لَا يُحِبُّ اللَّهُ الْجَهْرَ بِالسُّوءِ مِنَ الْقَوْلِ إِلَّا
مَن ظُلِمَ ۚ وَكَانَ اللَّهُ سَمِيعًا عَلِيمًا ﴿١٤٨﴾

148. [(*)] అన్యాయానికి గురిఅయిన వాడు తప్ప! చెడును బహిరంగంగా పలుకటాన్ని అల్లాహ్ ఇష్టపడడు.[99] మరియు అల్లాహ్ సర్వంవినేవాడు, సర్వజ్ఞుడు.

إِن تُبْدُوا خَيْرًا أَوْ تُخْفُوهُ أَوْ تَعْفُوا عَن سُوءٍ فَإِنَّ
اللَّهَ كَانَ عَفُوًّا قَدِيرًا ﴿١٤٩﴾

149. మీరు మేలును బహిరంగంగా చెప్పినా లేక దానిని దాచినా![100] లేక చెడును క్షమించినా! నిశ్చయంగా, అల్లాహ్ మన్నించే వాడు,[101] సర్వసమర్థుడు.

إِنَّ الَّذِينَ يَكْفُرُونَ بِاللَّهِ وَرُسُلِهِ وَيُرِيدُونَ
أَن يُفَرِّقُوا بَيْنَ اللَّهِ وَرُسُلِهِ وَيَقُولُونَ نُؤْمِنُ
بِبَعْضٍ وَنَكْفُرُ بِبَعْضٍ وَيُرِيدُونَ أَن
يَتَّخِذُوا بَيْنَ ذَٰلِكَ سَبِيلًا ﴿١٥٠﴾

150. నిశ్చయంగా, అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలను తిరస్కరించేవారూ మరియు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తల మధ్య భేదభావం చూపగోరే వారూ (అంటే అల్లాహ్‌ను విశ్వసించి, ప్రవక్తలను తిరస్కరించే వారూ) మరియు: "మేము కొందరు ప్రవక్తలను విశ్వసిస్తాము, మరి కొందరిని తిరస్కరిస్తాము." అని అనేవారూ మరియు (విశ్వాస అవిశ్వాసాలకు) మధ్య మార్గాన్ని కల్పించగోరే వారూ -

أُولَٰئِكَ هُمُ الْكَافِرُونَ حَقًّا ۚ وَأَعْتَدْنَا لِلْكَافِرِينَ
عَذَابًا مُّهِينًا ﴿١٥١﴾

151. ఇలాంటి వారే - నిస్సందేహంగా సత్యతిరస్కారులు. మరియు సత్యతిరస్కారుల కొరకు మేము అవమానకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాము.

وَالَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرُسُلِهِ وَلَمْ يُفَرِّقُوا بَيْنَ أَحَدٍ
مِّنْهُمْ أُولَٰئِكَ سَوْفَ يُؤْتِيهِمْ أُجُورَهُمْ ۗ وَكَانَ اللَّهُ
غَفُورًا رَّحِيمًا ﴿١٥٢﴾

152. మరియు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలందరినీ విశ్వసిస్తూ, వారి (ప్రవక్తల) మధ్య భేదభావాలు చూపని వారికి ఆయన (అల్లాహ్) వారి ప్రతిఫలాన్ని తప్పక ప్రసాదించగలడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

---

99. మీరు మానవులలో ఏదైనా చెడును చూస్తే దానిని ఇతరులకు ప్రకటించకండి. కాని ఏకాంతంలో వారిని బోధించటానికి ప్రయత్నించండి.

100. ఒకడు చేసిన చెడు లేక కీడుకు తనకు జరిగిన దానికి సరిసమానంగా ప్రతీకారం తీసుకోవటానికి షరీయత్‌లో అనుమతి ఉంది. కానీ తనకు జరిగిన చెడు లేక కీడును క్షమించటం ఎక్కువగా ఆమోదించబడింది. ('స. ముస్లిం, 'హ.నం. **4587**). చూడండి, **42:40**.

101. అఫువ్వున్ (అల్-అఫువ్వు-**82**): ***The Pardoning***, మన్నించేవాడు, క్షమించేవాడు. చూడండి, **2:52**, వ్యాఖ్యానం-**41**.

يَسْـَٔلُكَ اَهْلُ الْكِتٰبِ اَنْ تُنَزِّلَ عَلَيْهِمْ كِتٰبًا مِّنَ
السَّمَآءِ فَقَدْ سَاَلُوْا مُوْسٰۤى اَكْبَرَ مِنْ ذٰلِكَ فَقَالُوْۤا
اَرِنَا اللّٰهَ جَهْرَةً فَاَخَذَتْهُمُ الصّٰعِقَةُ بِظُلْمِهِمْ ۚ
ثُمَّ اتَّخَذُوا الْعِجْلَ مِنْۢ بَعْدِ مَا جَآءَتْهُمُ
الْبَيِّنٰتُ فَعَفَوْنَا عَنْ ذٰلِكَ ۚ وَاٰتَيْنَا مُوْسٰى
سُلْطٰنًا مُّبِيْنًا ﴿۱۵۳﴾

153. (ఓ ప్రవక్తా!) గ్రంథప్రజలు నిన్ను ఆకాశం నుండి వారిపై ఒక గ్రంథాన్ని అవతరింప జేయమని, అడుగుతున్నారని (ఆశ్చర్యపడకు). వాస్తవానికి, వారు మూసాను ఇంత కంటే దారుణమైన దానిని కోరుతూ: "అల్లాహ్‌ను మాకు ప్రత్యక్షంగా చూపించు!" అని అడిగారు. అప్పుడు వారి దుర్మార్గానికి ఫలితంగా వారిపై పిడుగువిరుచుకుపడింది.[102] స్పష్టమైనసూచనలు లభించిన తరువాతనే వారు ఆవు దూడను (ఆరాధ్యదైవంగా) చేసుకున్నారు. అయినా దానికి మేము వారిని క్షమించాము. మరియు మూసాకు మేము స్పష్టమైన అధికారమిచ్చాము.

وَرَفَعْنَا فَوْقَهُمُ الطُّوْرَ بِمِيْثَاقِهِمْ وَقُلْنَا لَهُمُ
ادْخُلُوا الْبَابَ سُجَّدًا وَّقُلْنَا لَهُمْ لَا تَعْدُوْا فِى
السَّبْتِ وَاَخَذْنَا مِنْهُمْ مِّيْثَاقًا غَلِيْظًا ﴿۱۵۴﴾

154. మరియు మేము వారిపై 'తూర్ పర్వతాన్ని ఎత్తి ప్రమాణం తీసుకున్నాము. మేము వారితో: "సాష్టాంగపడుతూ (వంగుతూ) ద్వారంలో ప్రవేశించండి." అని అన్నాము.[103] మరియు: "శనివారపు (సబ్త్) శాసనాన్ని ఉల్లంఘించకండి." అని కూడా వారితో అన్నాము. మరియు మేము వారితో దృఢమైన ప్రమాణం కూడా తీసుకున్నాము.[104]

فَبِمَا نَقْضِهِمْ مِّيْثَاقَهُمْ وَكُفْرِهِمْ بِاٰيٰتِ اللّٰهِ
وَقَتْلِهِمُ الْاَنْۢبِيَآءَ بِغَيْرِ حَقٍّ وَّقَوْلِهِمْ قُلُوْبُنَا غُلْفٌ ؕ
بَلْ طَبَعَ اللّٰهُ عَلَيْهَا بِكُفْرِهِمْ فَلَا يُؤْمِنُوْنَ
اِلَّا قَلِيْلًا ﴿۱۵۵﴾

155. కాని వారు తాము చేసిన ప్రమాణాలను భంగంచేయటం వలన మరియు అల్లాహ్ సూక్తులను తిరస్కరించటం వలన మరియు ప్రవక్తలను అన్యాయంగా చంపటం వలన! మరియు: "మా హృదయాలు పొరలతో కప్పబడి ఉన్నాయి."[105] అని అనటం వలన (మేము వారిని శిక్షించాము). అంతేకాదు, వారి సత్యతిరస్కారం వలన, అల్లాహ్ వారి హృదయాలపై ముద్రవేసి ఉన్నాడు; కాబట్టి వారు విశ్వసించినా కొంత మాత్రమే!

---

102. చూడండి, 2:55.
103. చూడండి, 2:58-59.
104. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 615.
105. చూడండి, 2:88.

وَّبِكُفۡرِهِمۡ وَقَوۡلِهِمۡ عَلٰى مَرۡيَمَ بُهۡتَانًا عَظِيۡمًا ﴿۱۵۶﴾

156. మరియు వారి సత్యతిరస్కారం వలన మరియు వారు మర్యమ్‌పై మోపిన మహా అపనిందవలన;[106]

وَّقَوۡلِهِمۡ اِنَّا قَتَلۡنَا الۡمَسِيۡحَ عِيۡسَى ابۡنَ مَرۡيَمَ رَسُوۡلَ
اللّٰهِ ۚ وَمَا قَتَلُوۡهُ وَمَا صَلَبُوۡهُ وَلٰـكِنۡ شُبِّهَ لَهُمۡ ؕ وَاِنَّ
الَّذِيۡنَ اخۡتَلَفُوۡا فِيۡهِ لَفِىۡ شَكٍّ مِّنۡهُ ؕ مَا لَهُمۡ بِهٖ
مِنۡ عِلۡمٍ اِلَّا اتِّبَاعَ الظَّنِّ ۚ وَمَا قَتَلُوۡهُ يَقِيۡنًا ﴿۱۵۷﴾

157. మరియు వారు: "నిశ్చయంగా, మేము అల్లాహ్ యొక్క సందేశహరుడు, మర్యమ్ కుమారుడైన, 'ఈసా మసీ'హ్‌ను (ఏసుక్రీస్తును) చంపాము." అని అన్నందుకు.[107] మరియు వారు అతనిని చంపనూ లేదు మరియు శిలువపై ఎక్కించనూ లేదు, కాని, వారు భ్రమకు గురిచేయబడ్డారు.[108] నిశ్చయంగా, ఈ విషయాన్ని గురించి అభిప్రాయభేదం ఉన్నవారు దీనిని గురించి సంశయగ్రస్తులై ఉన్నారు. ఈ విషయం గురించి వారికి నిశ్చితజ్ఞానం లేదు. వారు కేవలం ఊహనే అనుసరిస్తున్నారు. నిశ్చయంగా, వారు అతనిని చంపలేదు.

بَلْ رَّفَعَهُ اللّٰهُ اِلَيۡهِ ؕ وَكَانَ اللّٰهُ عَزِيۡزًا حَكِيۡمًا ﴿۱۵۸﴾

158. వాస్తవానికి, అల్లాహ్ అతనిని ('ఈసాను) తన వైపునకు ఎత్తుకున్నాడు.[109] మరియు అల్లాహ్ సర్వశక్తి సంపన్నుడు, మహా వివేకవంతుడు.

---

106. అంటే యూసుఫ్ నజ్జార్ అనే వ్యక్తితో ఆమె (మర్యమ్) సంబంధముందని యూదులు మోపిన అపనింద.

107. చూడండి, 3:55.

108. అంటే 'ఈసామసీ'హ్(ఏసు క్రీస్తు)వలే కనిపించిన మరొకవ్యక్తిని సిలువపైఎక్కించారు. (నోబుల్ ఖుర్ఆన్).

109. చూడండి, 3:55. అల్లాహ్ (సు.తా.), 'ఈసా('అ.స.)ను సజీవునిగా, అతని శరీరంతో సహా, పైకి లేపుకున్నాడు. పునరుత్థాన దినానికి దగ్గరిరోజులలో, 'ఈసా('అ.స.) దమిష్క్ (Damascus)లో తూర్పు దిక్కు మనారహ్ దగ్గర ఫజ్ర్ నమా'జ్ అఖామత్ సమయంలో ఆకాశం నుండి భూమిపైకి పంపబడుతారు. అతను పందిని చంపుతారు, సిలువను విరిచేస్తారు, జి'జ్‌యాను తొలగిస్తారు. ప్రజలందరూ ముస్లింలవుతారు. దజ్జాల్‌ను అతనే సంహరిస్తారు. యఅ'జూజ్, మఅ'జూజ్‌లు కూడా అతని ప్రార్థన వలననే చంపబడుతారు. ఈ పై విషయాలన్నీ ప్రముఖ 'హదీస్' ఉల్లేఖకులు చెప్పినవే. వారిలో అబూహురైరా, 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్, 'ఉస్మాన్ బిన్-అబీ అల్-'ఆస్, అబూ ఉమామ, నవ్వాస్ బిన్ సమ్'ఆన్ మరియు అబ్దుల్లాహ్‌బిన్ 'ఉమ్‌రూ బిన్ అల్ 'ఆస్ (ర'ది.'అన్హుమ్) మొదలైన వారున్నారు. వీటిని లిఖించినవారిలో బు'ఖారి, ముస్లిం మరియు ఇతర ఎంతో మంది 'హదీస్'వేత్తలు ఉన్నారు. (ఇబ్నె-కసీ'ర్).

159. మరియు గ్రంథప్రజల్లో ఎవడు కూడా అతనిని ('ఈసాను), అతని మరణానికి పూర్వం[110] (అతను, అల్లాహ్ యొక్క సందేశహరుడు మరియు ఒక మానవుడని), విశ్వసించకుండా ఉండడు. మరియు పునరుత్థానదినమున అతను ('ఈసా) వారిపై సాక్షిగా ఉంటాడు.[111]

وَإِن مِّنْ أَهْلِ الْكِتَابِ إِلَّا لَيُؤْمِنَنَّ بِهِ قَبْلَ مَوْتِهِ ۖ وَيَوْمَ الْقِيَامَةِ يَكُونُ عَلَيْهِمْ شَهِيدًا ﴿١٥٩﴾

160. యూదులకు వారు చేసిన ఘోర దుర్మార్గాలకు ఫలితంగానూ మరియు వారు, అనేకులను అల్లాహ్ మార్గంపై నడువకుండా ఆటంకపరుస్తూ ఉన్నందువలననూ, మేము ధర్మసమ్మతమైన అనేక పరిశుద్ధ వస్తువులను వారికి నిషేధించాము;[112]

فَبِظُلْمٍ مِّنَ الَّذِينَ هَادُوا حَرَّمْنَا عَلَيْهِمْ طَيِّبَاتٍ أُحِلَّتْ لَهُمْ وَبِصَدِّهِمْ عَن سَبِيلِ اللَّهِ كَثِيرًا ﴿١٦٠﴾

161. మరియు వాస్తవానికి, వారికి నిషేధింపబడినా; వారు వడ్డీని తీసుకోవటం వలననూ మరియు వారు అధర్మంగా ఇతరుల సొమ్మును తినటం వలననూ. మరియు వారిలో అవిశ్వాసులైన వారికొరకు మేము బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాము.

وَأَخْذِهِمُ الرِّبَا وَقَدْ نُهُوا عَنْهُ وَأَكْلِهِمْ أَمْوَالَ النَّاسِ بِالْبَاطِلِ ۚ وَأَعْتَدْنَا لِلْكَافِرِينَ مِنْهُمْ عَذَابًا أَلِيمًا ﴿١٦١﴾

162. కాని వారిలో పరిపూర్ణమైన జ్ఞానం గలవారు మరియు విశ్వాసులైనవారు,[113] నీపై అవతరింపజేయబడిన దానిని మరియు నీకు పూర్వం అవతరింపజేయబడిన వాటిని విశ్వసిస్తారు. వారు నమా'జ్ విధిగా సలుపుతారు,

لَّٰكِنِ الرَّاسِخُونَ فِي الْعِلْمِ مِنْهُمْ وَالْمُؤْمِنُونَ يُؤْمِنُونَ بِمَا أُنزِلَ إِلَيْكَ وَمَا أُنزِلَ مِن قَبْلِكَ ۚ وَالْمُقِيمِينَ الصَّلَاةَ ۚ وَالْمُؤْتُونَ الزَّكَاةَ وَالْمُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ أُولَٰئِكَ سَنُؤْتِيهِمْ أَجْرًا عَظِيمًا ﴿١٦٢﴾

---

110. ఇక్కడ 'ఈసా ('అ.స.) యొక్క మరణం అంటే, అతను మరల భూమి మీదికి పునరుత్థానదినానికి దగ్గరి రోజులలో పంపబడి, పైన వివరించిన విషయాలన్నీ జరిగి, అతని సహజ మరణానికి ముందు, అని అర్థం. (ము'హమ్మద్ జూనాగఢీ)
దీని మరొక తాత్పర్యంలో: "ఆ యూదుని లేక క్రైస్తవుని మరణసమయంలో అంటే, ఆత్మ (ప్రాణం) తీసే దైవదూత వచ్చినప్పుడు అతడు (ఆ యూదుడు లేక క్రైస్తవుడు): 'ఈసా ('అ.స.), అల్లాహ్ (సు.తా.) యొక్క దాసుడు మరియు ఆయన సందేశహరుడు అని విశ్వసిస్తాడు. కానీ ఆ విశ్వాసం అతనికి ప్రయోజనకరం కాజాలదు." అని, వ్యాఖ్యానించారు.

111. ఈ సాక్ష్యం 'ఈసా ('అ.స.)ను, అల్లాహ్ (సు.తా.) సజీవునిగా తన వైపునకు లేపుకొనక ముందటి విషయాలగురించి ఉంటుంది. చూడండి, **5:117**, (ము'హమ్మద్ జూనాగఢీ).

112. చూడండి, **6:146** మరియు **3: 93**.

113 . ఇక్కడ సూచించబడిన వారు 'అబ్దుల్లాహ్ బిన్ సల్లామ్ మరియు ఇతర యూదులు (ర'ది.'అన్హుమ్), ఎవరైతే ఇస్లాం స్వీకరించారో!

విధిదానం ('జకాత్) చెల్లిస్తారు మరియు అల్లాహ్ యందు మరియు అంతిమ దినమునందు విశ్వాసం కలిగి ఉంటారు; ఇలాంటి వారికి మేము గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాము. (**1/8**)

إِنَّآ أَوْحَيْنَآ إِلَيْكَ كَمَآ أَوْحَيْنَآ إِلَىٰ نُوحٍ وَٱلنَّبِيِّـۧنَ مِنۢ بَعْدِهِۦ ۚ وَأَوْحَيْنَآ إِلَىٰٓ إِبْرَٰهِيمَ وَإِسْمَـٰعِيلَ وَإِسْحَـٰقَ وَيَعْقُوبَ وَٱلْأَسْبَاطِ وَعِيسَىٰ وَأَيُّوبَ وَيُونُسَ وَهَـٰرُونَ وَسُلَيْمَـٰنَ ۚ وَءَاتَيْنَا دَاوُۥدَ زَبُورًا ﴿١٦٣﴾

163. * (ఓ ప్రవక్తా!) నిశ్చయంగా, మేము నూ'హ్‌కు మరియు అతని తర్వాత వచ్చిన ప్రవక్తలకు సందేశం (వ'హీ) పంపినట్లు, నీకు కూడా సందేశం పంపాము. మరియు మేము ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్, ఇస్'హాఖ్, య'అఖూబ్‌లకు మరియు అతని సంతతివారికి మరియు 'ఈసా, అయ్యూబ్, యూనుస్, హారూన్ మరియు సులైమాన్‌లకు కూడా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాము.[114] మరియు మేము దావూద్‌కు 'జబూర్[115] గ్రంథాన్ని ప్రసాదించాము.

وَرُسُلًا قَدْ قَصَصْنَـٰهُمْ عَلَيْكَ مِن قَبْلُ وَرُسُلًا لَّمْ نَقْصُصْهُمْ عَلَيْكَ ۚ وَكَلَّمَ ٱللَّهُ مُوسَىٰ تَكْلِيمًا ﴿١٦٤﴾

164. మరియు వాస్తవంగా, మేము పంపిన ప్రవక్తలలో కొందరి గాథలను నీకు తెలిపాము మరియు ఇతర ప్రవక్తలను గురించి మేము నీకు తెలుపలేదు.[116] మరియు అల్లాహ్ మూసాతో నేరుగా మాట్లాడాడు.

---

114. ఇబ్నె-'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం: "కొందరు (యూదులు) మూసా ('అ.స.) తరువాత ఎవరిపై కూడా దివ్యజ్ఞానం (వ'హీ) అవతరింపజేయబడలేదు." అని అన్నారు. దానికి సమాధానంగా ఈ ఆయత్ అవతరింపజేయబడింది. (ఇబ్నె-కసీ'ర్)

115. 'జబూర్ (కీర్తనలు / Psalms): దావూద్ ('అ.స.)కు ఇవ్వబడిన గ్రంథం.

116. ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన ప్రవక్తలు కేవలం **25** మంది మాత్రమే. వారు:(**1**) ఆదమ్, (**2**) ఇద్రీస్, (**3**) నూ'హ్, (**4**) హూద్, (**5**) 'సాలి'హ్, (**6**) ఇబ్రాహీమ్, (**7**) లూ'త్, (**8**) ఇస్మా'ఈల్, (**9**) ఇస్'హాఖ్, (**10**) య'అఖూబ్, (**11**) యూసుఫ్, (**12**) అయూబ్, (**13**) యూనుస్, (**14**) షు'ఐబ్, (**15**) మూసా, (**16**) హారూన్, (**17**) ఇల్యాస్, (**18**) అల్- యస'అ, (**19**) జు'ల్- కిఫ్ల్, (**20**) దావూద్, (**21**) సులైమాన్, (**22**) జ'కరియ్యా, (**23**) య'హ్యా, (**24**)'ఈసా మరియు (**25**) ము'హమ్మద్ 'సలవాతుల్లాహి వ సలాముహు 'అలైహి వ 'అలైహిమ్ అజ్మ'ఈన్. ఇక మొత్తం ఎంతమంది ప్రవక్తలు వచ్చారో అల్లాహుతా'ఆలాకే తెలుసు. ము'హమ్మద్ ('స'అస) తరువాత మాత్రం ఏ ప్రవక్త రాడు. ఎవడైనా తాను ప్రవక్తనని ప్రకటించుకున్నా, అతడూ, అతనిని అనుసరించే వారూ మరియు అలాంటి వానిని ప్రవక్త అని నమ్మేవారూ అందరూ అసత్యవాదులే! అలాంటి వారు ముస్లింలు కారు. ఉదా: బహాయీలు, మీర్జాయీలు, ఖాదియానీలు మొదలైనవారు.

رُسُلًا مُّبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ لِئَلَّا يَكُوْنَ لِلنَّاسِ عَلَى اللّٰهِ حُجَّةٌ بَعْدَ الرُّسُلِ ؕ وَكَانَ اللّٰهُ عَزِيْزًا حَكِيْمًا ﴿۱۶۵﴾

165. (మేము) ప్రవక్తలను శుభవార్తలు ఇచ్చేవారిగా మరియు హెచ్చరికలు చేసే వారిగా పంపాము.[117] ప్రవక్తల (ఆగమనం) తరువాత, అల్లాహ్‌కు ప్రతికూలంగా వాదించ టానికి, ప్రజలకు ఏ సాకూ మిగలకూడదని![118] మరియు అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

لٰكِنِ اللّٰهُ يَشْهَدُ بِمَآ اَنْزَلَ اِلَيْكَ اَنْزَلَهٗ بِعِلْمِهٖ ۚ وَالْمَلٰٓئِكَةُ يَشْهَدُوْنَ ؕ وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ﴿۱۶۶﴾

166. కాని (ఓ ప్రవక్తా!) అల్లాహ్ నీపై అవతరింపజేసిన దానికి (ఖుర్ఆనుకు) సాక్ష్య మిస్తున్నాడు. ఆయన దానిని తన జ్ఞానంతో అవతరింపజేశాడు. మరియు దేవదూతలు కూడా దీనికి సాక్ష్యమిస్తున్నారు. మరియు ఉత్తమ సాక్షిగా అల్లాహ్‌యే చాలు.

اِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ قَدْ ضَلُّوْا ضَلٰلًا بَعِيْدًا ﴿۱۶۷﴾

167. నిశ్చయంగా, ఎవరైతే సత్య తిరస్కారులై, ఇతరులను అల్లాహ్ మార్గం వైపుకు రాకుండా నిరోధిస్తారో వాస్తవానికి వారు మార్గభ్రష్టులై, మార్గ భ్రష్టత్వంలో చాలా దూరం వెళ్ళిపోయారు!

اِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَظَلَمُوْا لَمْ يَكُنِ اللّٰهُ لِيَغْفِرَ لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ طَرِيْقًا ﴿۱۶۸﴾

168. నిశ్చయంగా, ఎవరైతే సత్య తిరస్కారులై, అక్రమానికి పాల్పడతారో, వారిని అల్లాహ్ ఏ మాత్రమూ క్షమించడూ మరియు వారికి ఋజుమార్గం వైపునకు మార్గ దర్శకత్వమూ చేయడు.

اِلَّا طَرِيْقَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ؕ وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿۱۶۹﴾

169. వారికి కేవలం నరక మార్గం మాత్రమే చూపుతాడు. అందులో వారు శాశ్వతంగా కలకాలం ఉంటారు. మరియు ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం.

---

117. విశ్వాసులకు స్వర్గపు శుభవార్తనివ్వటానికి మరియు అవిశ్వాసులకు నరకాన్ని గురించి హెచ్చరించటానికి.

118. చూడండి, 20:134.

يَاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمُ الرَّسُوْلُ بِالْحَقِّ مِنْ رَّبِّكُمْ فَاٰمِنُوْا خَيْرًا لَّكُمْ ؕ وَاِنْ تَكْفُرُوْا فَاِنَّ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَكَانَ اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ﴿١٧٠﴾

170. ఓ మానవులారా! వాస్తవంగా మీ ప్రభువు తరఫునుండి, సత్యాన్ని తీసుకొని మీ వద్దకు ఈ సందేశహరుడు వచ్చివున్నాడు, కావున అతని మీద విశ్వాసం కలిగిఉండండి, ఇదే మీకు మేలైనది. మరియు మీరు గనక తిరస్కరిస్తే! నిశ్చయంగా భూమ్యా కాశాలలో ఉన్నదంతా అల్లాహ్‌కే చెంది సదని తెలుసుకోండి.[119] మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

يَاَهْلَ الْكِتٰبِ لَا تَغْلُوْا فِىْ دِيْنِكُمْ وَلَا تَقُوْلُوْا عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ ؕ اِنَّمَا الْمَسِيْحُ عِيْسَى ابْنُ مَرْيَمَ رَسُوْلُ اللّٰهِ وَكَلِمَتُهٗ ۚ اَلْقٰهَآ اِلٰى مَرْيَمَ وَرُوْحٌ مِّنْهُ ؗ فَاٰمِنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ ۚ وَلَا تَقُوْلُوْا ثَلٰثَةٌ ؕ اِنْتَهُوْا خَيْرًا لَّكُمْ ؕ اِنَّمَا اللّٰهُ اِلٰهٌ وَّاحِدٌ ؕ سُبْحٰنَهٗۤ اَنْ يَّكُوْنَ لَهٗ وَلَدٌ ۘ لَهٗ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿١٧١﴾

171. ఓ గ్రంథప్రజలారా! మీరు మీ ధర్మవిషయంలో హద్దులుమీరి ప్రవర్తించ కండి.[120] మరియు అల్లాహ్‌ను గురించి సత్యం తప్ప వేరేమాట పలుకకండి. నిశ్చయంగా మర్యమ్ కుమారుడైన 'ఈసా మసీ'హ్ (ఏసు క్రీస్తు), అల్లాహ్ యొక్క సందేశహరుడు మరియు ఆయన (అల్లాహ్) మర్యమ్ వైపునకు పంపిన, ఆయన (అల్లాహ్) యొక్క ఆజ్ఞ (కలిమ)[121] మరియు ఆయన (అల్లాహ్) తరఫునుండి వచ్చిన ఒక ఆత్మ (రూ'హ్). కావున మీరు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించండి. మరియు (ఆరాధ్యదైవాలు): "ముగ్గురు!" అని అనకండి.[122] అది మానుకోండి, మీకే మేలైనది!

---

119. చూడండి, **14:8.**

120. *'గులువ్వున్:* అంటే అతిగా ప్రవర్తించటం. అంటే ఇక్కడ క్రైస్తవులు 'ఈసా('అ.స.)కు మరియు అతని తల్లికి అంటగట్టిన స్థానం. వారు ఆ ఇద్దరికి దైవత్వపు స్థానం అంటగట్టి వారిని ఆరాధించసాగారు. చూడండి, **9:31.**

121. *కలిమతుల్లాహ్:* అల్లాహ్ (సు.తా.) యొక్క మాట, పదం, సంకేతం, ఉత్తరువు లేక ఆజ్ఞ. అంటే అల్లాహుతా'ఆలా ఏదైనా చేయదలుచుకుంటే దానిని: "అయిపో" (కున్)! అని ఆజ్ఞ ఇస్తాడు. అంతే అది అయిపోతుంది (ఫ యకూన్). చూడండి, **3:45.**

122. క్రైస్తవులలో కొందరు 'ఈసా('అ.స.) స్వయంగా దేవుడే అంటారు. మరికొందరు అతనిని దేవుని కుమారుడు అంటారు. ఇంకా కొందరు ముగ్గురు దైవాలున్నారంటారు. ఆ ముగ్గురు అల్లాహ్ (సు.తా.), జిబ్రీల్ మరియు 'ఈసా ('అలైహిమ్ స.) అని అంటారు. ఇది మానుకొనండని అల్లాహుతా'ఆలా ఆజ్ఞాపిస్తున్నాడు.

నిశ్చయంగా, అల్లాహ్ ఒక్కడే ఆరాధ్యదైవం. ఆయనకు కొడుకు ఉన్నాడనే విషయానికి ఆయన అతీతుడు. ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా ఆయనకే చెందుతుంది. మరియు కార్యకర్తగా అల్లాహ్ మాత్రమే చాలు.

لَنْ يَّسْتَنْكِفَ الْمَسِيْحُ اَنْ يَّكُوْنَ عَبْدًا لِّلّٰهِ وَلَا
الْمَلٰٓئِكَةُ الْمُقَرَّبُوْنَ ۗ وَمَنْ يَّسْتَنْكِفْ عَنْ
عِبَادَتِهٖ وَيَسْتَكْبِرْ فَسَيَحْشُرُهُمْ اِلَيْهِ جَمِيْعًا ﴿١٧٢﴾

172. తాను, అల్లాహ్‌కు దాసుడననే విషయాన్ని మసీ'హ్ (క్రీస్తు) ఎన్నడూ ఉపేక్షించ లేదు. మరియు ఆయన(అల్లాహ్)కు సన్నిహితంగా ఉండే దేవదూతలు కూడాను. మరియు ఎవరు ఆయన (అల్లాహ్) దాస్యాన్ని ఉపేక్షించి, గర్వం ప్రదర్శిస్తారో వారందరినీ ఆయన తనముందు సమావేశపరుస్తాడు.

فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ
اُجُوْرَهُمْ وَيَزِيْدُهُمْ مِّنْ فَضْلِهٖ ۚ وَاَمَّا الَّذِيْنَ
اسْتَنْكَفُوْا وَاسْتَكْبَرُوْا فَيُعَذِّبُهُمْ عَذَابًا
اَلِيْمًا ۙ وَّلَا يَجِدُوْنَ لَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا
وَّلَا نَصِيْرًا ﴿١٧٣﴾

173. కానీ, ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో, వారికి ఆయన వారి ప్రతిఫలాన్ని పూర్తిగా ప్రసాదిస్తాడు మరియు తన అనుగ్రహంతో మరింత అధికంగా ఇస్తాడు. ఇక ఆయనను నిరాకరించి, గర్వంవహించే వారికి బాధాకరమైన శిక్ష విధిస్తాడు;[123] మరియు వారు తమ కొరకు అల్లాహ్ తప్ప ఇతర రక్షించేవాడిని గానీ, సహాయ పడే వాడిని గానీ పొందలేరు.

يٰٓاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمْ بُرْهَانٌ مِّنْ رَّبِّكُمْ
وَاَنْزَلْنَآ اِلَيْكُمْ نُوْرًا مُّبِيْنًا ﴿١٧٤﴾

174. ఓ మానవులారా! మీ ప్రభువునుండి మీకు స్పష్టమైన నిదర్శనం వచ్చింది. మరియు మేము మీపై స్పష్టమైన జ్యోతిని (ఈ ఖుర్ఆన్‌ను) అవతరింపజేశాము.

فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَاعْتَصَمُوْا بِهٖ
فَسَيُدْخِلُهُمْ فِيْ رَحْمَةٍ مِّنْهُ وَفَضْلٍ ۙ
وَّيَهْدِيْهِمْ اِلَيْهِ صِرَاطًا مُّسْتَقِيْمًا ﴿١٧٥﴾

175. కావున ఎవరు అల్లాహ్‌ను విశ్వసించి, ఆయననే దృఢంగా నమ్ముకుంటారో, వారిని ఆయన తన కారుణ్యానికి మరియు అనుగ్రహానికి పాత్రులుగా చేసుకొని తనవద్దకు చేరే ఋజు మార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

---

123. చూడండి, **40:60**.

يَسْتَفْتُونَكَ قُلِ اللَّهُ يُفْتِيكُمْ فِي الْكَلَالَةِ ۚ إِنِ امْرُؤٌ هَلَكَ لَيْسَ لَهُ وَلَدٌ وَلَهُ أُخْتٌ فَلَهَا نِصْفُ مَا تَرَكَ ۚ وَهُوَ يَرِثُهَا إِن لَّمْ يَكُن لَّهَا وَلَدٌ ۚ فَإِن كَانَتَا اثْنَتَيْنِ فَلَهُمَا الثُّلُثَانِ مِمَّا تَرَكَ ۚ وَإِن كَانُوا إِخْوَةً رِّجَالًا وَنِسَاءً فَلِلذَّكَرِ مِثْلُ حَظِّ الْأُنثَيَيْنِ ۗ يُبَيِّنُ اللَّهُ لَكُمْ أَن تَضِلُّوا ۗ وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿١٧٦﴾

176. వారు నిన్ను, (కలాలను) గురించి ధార్మికశాసనం (ఫత్వా) అడుగుతున్నారు. అల్లాహ్ మీకు, కలాలను[124] గురించి, ఈ విధంగా ధార్మికశాసనం ఇస్తున్నాడని చెప్పు: "ఒక పురుషుడు మరణించి, అతనికి సంతానం లేకుండా ఒకసోదరి[125] మాత్రమే ఉంటే, అతడు విడిచిన ఆస్తిలో ఆమెకు సగంవాటా లభిస్తుంది. పిల్లలు లేక చనిపోయిన సోదరి మొత్తంఆస్తికి, అతడు (ఆమె నిజసోదరుడు) వారసుడవుతాడు. అతనికి (మృతునికి) ఇద్దరు సోదరీమణులు ఉంటే, వారిద్దరికీ అతడు వదలిన ఆస్తిలో మూడింట రెండు వంతుల భాగం లభిస్తుంది. ఒకవేళ సోదర సోదరీమణులు (అనేకులుంటే) ప్రతి పురుషునికి ఇద్దరు స్త్రీల భాగానికి సమానంగా వాటాలభిస్తుంది. మీరు దారి తప్పకుండా ఉండటానికి అల్లాహ్ మీకు అంతా స్పష్టంగా తెలుపుతున్నాడు. మరియు అల్లాహ్‌కు ప్రతివిషయం గురించి బాగా తెలుసు."**(1/4)**

*****

---

124. కలాల అంటే సూటి (రక్త) సంబంధీకులు లేని మృతుడు అంటే తండ్రి గానీ, కుమారుడు గానీ లేని మృతుడు. కొడుకు లేని పక్షంలో కొడుకు కొడుకు(లు) సూటి వారసులుగా పరిగణింపబడతారు. (ఇజ్మా'అ, ఇబ్నె-కసీ'ర్).
కుమారుడు ఒక్కడే ఉన్నా పూర్తి ఆస్తికి వారసుడు. మరియు తండ్రి ఒక్కడే ఉన్నా అతను కూడా పూర్తి ఆస్తికి వారసుడు. అప్పుడు మృతుని సోదర సోదరీమణులకు హక్కు ఉండదు. కాని భార్య లేక భర్త మరియు తల్లి ఉంటే వారి భాగం వారికి ఇచ్చిన తరువాత.
కుమార్తె మరియు సోదరీ ఉంటే, కుమార్తెకు సగం, సోదరికి సగం.
సోదరుడు ఒక్కడే ఉంటే అతడు తన సోదరి పూర్తి ఆస్తికి వారసుడౌతాడు. కాని మృతురాలు భర్త ఉంటే అతని భాగం ఇచ్చి మిగతా ఆస్తికి సోదరుడు వారసుడౌతాడు.

125. సోదరీ అంటే ఇక్కడ సొంత అనగా, తల్లి తండ్రి ఇరువురి నుండి, లేక కేవలం తండ్రి నుండి గానీ ఉంటే ఆమెకు అతను వదిలిన ఆస్తిలో సగం భాగం ఉంటుంది. ఇంకా చూడండి, **4:12**, అక్కడ ఇజ్మా'అ, అభిప్రాయం ఏమిటంటే, అక్కడ కేవలం తల్లి వైపు నుండి (అర్ధ) సోదర సోదరీమణుల విషయం చెప్పబడింది. ఎక్కువ వివరాలకొరకు ధర్మవేత్త(ఫుఖహా)లను సంప్రదించండి.

***

5. సూరహ్ అల్-మాఇ'దహ్

سُورَةُ المَائِدَة

ఇది చివర అవతరింపజేయబడిన మదనీ సూరాహ్‌లలో ఒకటి. ఇందులో 120 ఆయతులు ఉన్నాయి. ఈ సూరహ్ అల్ మాఇ'దహ్ మూడవ ఆయత్‌లోని: "ఈ నాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసి, మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను మరియు మీ కొరకు అల్లాహ్‌కు విధేయులుగా ఉండటాన్నే (ఇస్లాంనే) ధర్మంగా సమ్మతించాను."అనే భాగం10వ హి'జ్రీలో 'హజ్జ్ రోజు అవతరింపజేయబడింది. ఇది ఈ సూరహ్‌లోని అతి ముఖ్య అంశం. హాబిల్ (Abel)ను ఖాబిల్ (Cain) హత్యచేసింది, 27-43 ఆయత్‌లలో వివరించబడింది. 'ఈసా ('అ.స.) యొక్క అద్భుత క్రియలు 109-120 ఆయత్‌లలో ఉన్నాయి. దీనిపేరు అల్ మాఇ'దహ్ అంటే 'ఆహారంతో నిండిన పళ్ళెం,' ఉర్దూలో 'దస్తర్‌ఖాన్' అనబడుతోంది. ఇది 112వ ఆయత్‌లో నుండి తీసుకోబడింది.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَوْفُوا۟ بِٱلْعُقُودِ ۚ أُحِلَّتْ لَكُم بَهِيمَةُ ٱلْأَنْعَٰمِ إِلَّا مَا يُتْلَىٰ عَلَيْكُمْ غَيْرَ مُحِلِّى ٱلصَّيْدِ وَأَنتُمْ حُرُمٌ ۗ إِنَّ ٱللَّهَ يَحْكُمُ مَا يُرِيدُ ①

1. * ఓ విశ్వాసులారా! ఒప్పందాలను పాటించండి.[1] మీ కొరకు పచ్చిక మేసే చతుష్పాద పశువులన్నీ[2] (తినటానికి) ధర్మ సమ్మతం ('హలాల్) చేయబడ్డాయి; మీకు తెలుపబడిన పశువులు తప్ప! మీరు ఇ'హ్రామ్ స్థితిలో ఉన్నప్పుడు వేటాడటం మీకు ధర్మ సమ్మతం కాదు.[3] నిశ్చయంగా, అల్లాహ్ తాను కోరింది శాసిస్తాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُحِلُّوا۟ شَعَٰٓئِرَ ٱللَّهِ وَلَا

2. ఓ విశ్వాసులారా! అల్లాహ్ (నియమించిన) చిహ్నాలను[4] మరియు నిషిద్ధ మాసాన్ని[5]

---

1. 'అఖ్ద్: 'ఉఖూద్ (బ.వ), అంటే ముడి అని అర్థం. ఇవి ధర్మాచరణలో మూడు రకాలు: (1) అల్లాహ్ మానవుని మధ్య, (2) మానవుడు తన ఆత్మతో, (3) మానవుడు తన తోటివారితో చేసేవి. (రా'గిబ్).
2. బహీమ: అంటే మేసేపశువు. అన్-'ఆమున్: అంటే ఒంటెలు, ఆవులు, ఎడ్లు, గొర్రెలు, మేకల వంటి సాధు జంతువులు. చూడండి, 6:124. ఇవేకాక అడవి పశువులు, ఉదా: అడవి ఆవులు, జింకలు మొదలైనవి. ఇవి గడ్డి, చెట్లు తినేవి. వేటాడి ఇతర జంతువులను తిననివి. జూ'-నాబిన్: అంటే కోరపళ్ళుగల క్రూర మృగాలు మాంసాహారులైనవి. ఉదా: కుక్క, పులి. జూ'-మి'ఖ్లబిన్: అంటే, గోళ్ళుగల వేటాడే పక్షులు. ఏవైతే తమ వేట జంతువును తమ గోళ్ళతో పట్టుకుంటాయో, ఉదా: డేగ.
3. ఇ'హ్రామ్ స్థితిలో వేటాడే నిషిద్ధాలను గురించి చూడండి, 5:94-96.
4. ష'ఆయి'రల్లాహ్: అల్లాహ్ చిహ్నాలు. అంటే పవిత్రమైనవని సూచించిన నిదర్శనాలు, సంకేతాలు, ప్రత్యేక ధర్మవిధులను నిర్వహించటానికి చూపబడిన స్థానాలు. ఉదా: క'అబహ్, 'సఫా మర్వాలు, మరియు ధర్మ ఆచారాలు, 'తవాఫ్, స'యీ మొదలైనవి.

الشَّهۡرَ الۡحَرَامَ وَلَا الۡهَدۡیَ وَلَا الۡقَلَآئِدَ وَلَآ آٰمِّیۡنَ الۡبَیۡتَ الۡحَرَامَ یَبۡتَغُوۡنَ فَضۡلًا مِّنۡ رَّبِّهِمۡ وَرِضۡوَانًا ؕ وَاِذَا حَلَلۡتُمۡ فَاصۡطَادُوۡا ؕ وَلَا یَجۡرِمَنَّكُمۡ شَنَاٰنُ قَوۡمٍ اَنۡ صَدُّوۡكُمۡ عَنِ الۡمَسۡجِدِ الۡحَرَامِ اَنۡ تَعۡتَدُوۡا ۘ وَتَعَاوَنُوۡا عَلَی الۡبِرِّ وَالتَّقۡوٰی ۪ وَلَا تَعَاوَنُوۡا عَلَی الۡاِثۡمِ وَالۡعُدۡوَانِ ۪ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ شَدِیۡدُ الۡعِقَابِ ﴿۲﴾

ఉల్లంఘించకండి. మరియు బలి పశువులకు మరియు మెడలలో పట్టీలు ఉన్న పశువులకు (హాని చేయకండి).[6] మరియు తమ ప్రభువు అనుగ్రహాన్ని మరియు ప్రీతిని కోరుతూ పవిత్రగృహానికి (క'అబహ్‌కు) పోయే వారిని (ఆటంకపరచకండి). కానీ ఇ'హ్రామ్‌స్థితి ముగిసినతరువాత మీరు వేటాడ వచ్చు. మిమ్మల్ని పవిత్ర మస్జిద్ (మస్జిద్ అల్-'హరామ్)ను సందర్శించ కుండా నిరోధించిన వారి పట్ల గల విరోధం వలన వారితో హద్దులు మీరి ప్రవర్తించకండి. మరియు పుణ్యకార్యాలు మరియు దైవభీతి విషయాలలో, ఒకరికొకరు తోడ్పడండి. మరియు పాపకార్యాలలోగానీ, దౌర్జన్యాలలోగానీ తోడ్పడ కండి. అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ శిక్ష విధించటంలో చాల కఠినుడు.

حُرِّمَتۡ عَلَیۡكُمُ الۡمَیۡتَةُ وَالدَّمُ وَلَحۡمُ الۡخِنۡزِیۡرِ وَمَاۤ اُهِلَّ لِغَیۡرِ اللّٰهِ بِهٖ وَالۡمُنۡخَنِقَةُ وَالۡمَوۡقُوۡذَةُ وَالۡمُتَرَدِّیَةُ وَالنَّطِیۡحَةُ وَمَاۤ اَكَلَ السَّبُعُ اِلَّا مَا ذَكَّیۡتُمۡ ۟ وَمَا ذُبِحَ عَلَی النُّصُبِ وَاَنۡ تَسۡتَقۡسِمُوۡا بِالۡاَزۡلَامِ ؕ ذٰلِكُمۡ فِسۡقٌ ؕ اَلۡیَوۡمَ یَىِٕسَ الَّذِیۡنَ كَفَرُوۡا مِنۡ دِیۡنِكُمۡ فَلَا تَخۡشَوۡهُمۡ وَاخۡشَوۡنِ ؕ اَلۡیَوۡمَ اَكۡمَلۡتُ

3. (సహజంగా) మరణించింది, రక్తం, పందిమాంసం మరియు అల్లాహ్ తప్ప ఇతరుల కొరకు (ఇతరుల పేరుతో) వధింపబడినది (జి'బ్'హ్ చేయబడినది), గొంతుపిసికి ఊపిరాడక, దెబ్బతగిలి, ఎత్తునుండిపడి, కొమ్ముతగిలి మరియు క్రూరమృగం నోటపడి చచ్చిన (పశువు/పక్షి) అన్నీ, మీకు తినటానికి నిషిద్ధం ('హరామ్) చేయబడ్డాయి. కాని (క్రూరమృగం నోటపడిన దానిని) చావక ముందే మీరు జి'బ్'హ్ చేసినట్లైతే అది నిషిద్ధంకాదు. మరియు బలిపీఠంమీద వధించబడినది,[7] మరియు

---

5. నిషిద్ధ మాసాలు: రజబ్, జు'ల్-ఖాయిదహ్, జు'ల్-'హిజ్జహ్ మరియు ము'హర్రమ్ (హిజ్రీ శకపు **7,11,12** మరియు **1**వ నెలలు) ఈ మాసాలలో యుద్ధం చేయటం నిషిద్ధం.

6. (**1**) హద్‌యున్: అంటే 'హాజీ, 'హజ్జ్‌కొరకు, 'హరంలో బలి (ఖుర్బాని) చేయటానికి తెచ్చే పశువు. (**2**) ఖలాయి'దతున్: 'హరమ్‌కు తీసుకునిపోవుటకు నిశ్చయించి, వాటి మెడలలో పట్టీలు వేసిన పశువు. (**3**) ఫిద్‌యతున్: ధర్మ ఆచారంలో అయిన తప్పులకు పరిహారంగా ఇచ్చే బలి (ఖుర్బాని). దీని మాంసం పూర్తిగా పేదవారిలో పంచాలి.

7. ను'సుబున్: అంటే ముష్రికులు తమ దేవతలకు, దైవదూతలకు జిన్నాతులకు, లేక తమ పూర్వీకులైన పుణ్యపురుషులకు, మొదలైన వారి కొరకు బలి ఇవ్వటానికి నియమించిన ప్రత్యేక

لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِي وَرَضِيتُ لَكُمُ الْإِسْلَامَ دِينًا فَمَنِ اضْطُرَّ فِي مَخْمَصَةٍ غَيْرَ مُتَجَانِفٍ لِإِثْمٍ فَإِنَّ اللَّهَ غَفُورٌ رَحِيمٌ ﴿٣﴾

బాణాలద్వారా శకునంచూడటం నిషేధింప బడ్డాయి. ఇవన్నీ ఘోరపాపాలు (ఫిస్ఖున్). ఈనాడు సత్య తిరస్కారులు, మీ ధర్మం గురించి పూర్తిగా ఆశలు వదలుకున్నారు. కనుక మీరు వారికి భయపడకండి, నాకే భయపడండి. ఈనాడు నేను మీధర్మాన్ని మీకొరకు పరిపూర్ణంచేసి, మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను మరియు మీకొరకు అల్లాహ్‌కు విధేయులుగా ఉండటాన్నే (ఇస్లాంనే) ధర్మంగా సమ్మతించాను.[8] ఎవడైనా ఆకలికి ఓర్చు కోలేక, పాపానికి పూనుకోక,[9] (నిషిద్ధమైన వస్తువులను తిన్నట్లైతే)! నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

يَسْأَلُونَكَ مَاذَا أُحِلَّ لَهُمْ قُلْ أُحِلَّ لَكُمُ الطَّيِّبَاتُ وَمَا عَلَّمْتُمْ مِنَ الْجَوَارِحِ مُكَلِّبِينَ تُعَلِّمُونَهُنَّ مِمَّا عَلَّمَكُمُ اللَّهُ فَكُلُوا مِمَّا أَمْسَكْنَ عَلَيْكُمْ وَاذْكُرُوا اسْمَ اللَّهِ عَلَيْهِ وَاتَّقُوا اللَّهَ إِنَّ اللَّهَ سَرِيعُ الْحِسَابِ ﴿٤﴾

4. వారు (ప్రజలు) తమకొరకు ఏది ధర్మసమ్మతం ('హలాల్) అని నిన్ను అడుగు తున్నారు. నీవు ఇలా అను: "పరిశుద్ధ వస్తువులన్నీ మీ కొరకు ధర్మసమ్మతం ('హలాల్) చేయ బడ్డాయి. మరియు మీకు, అల్లాహ్ నేర్పిన విధంగా మీరు వేట శిక్షణ ఇచ్చిన జంతువులు[10] మీ కొరకు పట్టినవి కూడా! కావున అవి మీ కొరకు పట్టుకున్న వాటిని మీరు తినండి కాని దానిపై అల్లాహ్ పేరును ఉచ్చరించండి.[11] అల్లాహ్‌యందు భయభక్తులు

ఆస్థానాలు. వాటిపై అల్లాహ్(సు.తా.) పేరుతో కూడా బలిచేసినా అది 'హరాం. అక్కడ బలి చేయబడిన పశు మాంసాన్ని తినటం కూడా 'హరాం (నిషిద్ధం).

8. ఈ భాగం **10**వ హి'జ్రీలో **9**వ జు'ల్-హజ్జ్ రోజు, 'హజ్జ్ సమయంలో, 'అరఫాత్ మైదానంలో అవతరింపజేయబడింది. దైవప్రవక్త ('స'అస) అంతిమ కాలానికి దాదాపు **82** రోజులకు ముందు. దీని తరువాత న్యాయానికి సంబంధించిన ఏ ఆయత్ కూడా అవతరింపజేయబడలేదు.

9. చూడండి, **2:173**.

10. వేట నేర్పి, వేటాడటానికి ఉపయోగపడే జంతువులు పక్షులు మొదలైనవి ఉదా: కుక్క, చిరుతపులి, డేగ మొదలైనవి.

11. ఇక్కడ రెండు షరతులున్నాయి. (**1**) వేట జంతువును విడుచునప్పుడు బిస్మిల్లా హి'ర్ర'హ్మా ని'ర్ర'హీమ్. అనాలి. (**2**) ఆ వేట జంతువు పట్టిన దానిని తన యజమాని కొరకు వదలాలి, దానిని అది తినగూడదు. అట్టి జంతువు పట్టిన దానిని చంపినా తన యజమాని వచ్చేవరకు దానిని తినగూడదు. అట్టి జంతువు చనిపోయినా, అది 'హలాల్. వేటలో యజమాని విడిచిన వేటజంతువు

కలిగిఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ లెక్క తీసుకోవటంలో అతిశీఘ్రుడు.''

ٱلْيَوْمَ أُحِلَّ لَكُمُ ٱلطَّيِّبَٰتُ ۖ وَطَعَامُ ٱلَّذِينَ أُوتُوا۟
ٱلْكِتَٰبَ حِلٌّ لَّكُمْ وَطَعَامُكُمْ حِلٌّ لَّهُمْ ۖ وَٱلْمُحْصَنَٰتُ
مِنَ ٱلْمُؤْمِنَٰتِ وَٱلْمُحْصَنَٰتُ مِنَ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ
مِن قَبْلِكُمْ إِذَآ ءَاتَيْتُمُوهُنَّ أُجُورَهُنَّ مُحْصِنِينَ غَيْرَ
مُسَٰفِحِينَ وَلَا مُتَّخِذِىٓ أَخْدَانٍ ۗ وَمَن يَكْفُرْ
بِٱلْإِيمَٰنِ فَقَدْ حَبِطَ عَمَلُهُۥ وَهُوَ فِى ٱلْءَاخِرَةِ مِنَ
ٱلْخَٰسِرِينَ ٥

5. ఈ నాడు మీ కొరకు పరిశుద్ధమైన వస్తువులన్నీ ధర్మసమ్మతం ('హలాల్) చేయబడ్డాయి. మరియు గ్రంథప్రజల ఆహారం[12] మీకు ధర్మసమ్మతమైనది. మరియు మీ ఆహారం వారికి ధర్మసమ్మతమైనది. మరియు సుశీలురు అయిన విశ్వాస(ముస్లిం)స్త్రీలు గానీ మరియు సుశీలురు అయిన పూర్వగ్రంథ ప్రజల స్త్రీలు గానీ,[13] మీరు వారికి వారి మహ్రాను చెల్లించి, న్యాయబద్ధంగా వారితో వివాహ జీవితం గడపండి. కాని వారితో స్వేచ్ఛా కామక్రీడలు గానీ, లేదా దొంగచాటు సంబంధాలు గానీ ఉంచుకోకండి. ఎవడు విశ్వాసమార్గాన్ని తిరస్కరిస్తాడో అతని కర్మలు వ్యర్థమవుతాయి. మరియు అతడు పరలోకంలో నష్టంపొందేవారిలో చేరుతాడు.

తప్ప, మరొక జంతువు పాల్గొనరాదు. ఇదే ఆజ్ఞ బాణానికి కూడా వర్తిస్తుంది. ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం).

12. గ్రంథప్రజల ఆహారం అంటే, ఏదైతే అల్లాహ్ పేరుతో జి'బ్'హ్ చేయబడి రక్తం ప్రవహింపజేయబడిందో అదే. కాని మొదట మత్తుచేయబడి తరువాత గొంతు కోయబడినది కాదు. ఏ ఆహారపదార్థాలైతే ఇస్లాం ధర్మశాసనం ప్రకారం హరాంచేయబడ్డాయో వాటిని విడిచి.

13. పూర్వగ్రంథప్రజల స్త్రీల విషయం: వారు ఆధునిక భావాలవారై, ఇప్పుడు పశ్చిమ దేశాలలో, నడుస్తున్న సాంఘిక విచారాలను సమర్థించేవారైతే -గ్రంథ ప్రజలతో వివాహం ధర్మ సమ్మతమైనా- వారి నడకలు 'హరాం అయితే, అట్టి స్త్రీలతో వివాహం చేసుకోవటం ఏవిధంగా ధర్మసమ్మతం కాగలదో ఆలోచించవలసిన విషయం. ప్రస్తుత కాలంలో చాలామంది గ్రంథ ప్రజలు వారి ధర్మం క్రైస్తవధర్మంగానీ, యూదధర్మంగానీ, వారు దానినుండి చాలా దూరంలో ఉన్నారు. కావున మీరు ఏ స్త్రీతోనైనా వివాహమాడదలచుకున్నపుడు ఆమె సుశీలవతి అయి ఉండి, విచ్చలవిడిగా తిరిగే స్త్రీ కాకుండా ఉండటం ఎంతో ముఖ్యం. ఇంకా మీరు మీ స్త్రీలకు గ్రంథప్రజలతో పెండ్లి చేయించకండి. ఎందుకంటే మీరు ముస్లింలు దైవప్రవక్తలను అందరినీ నమ్ముతారు, ఆదరిస్తారు. కాని వారు, ఉదాహరణకు యూదులు, 'ఈసా ('అ.స.)ను మరియు ము'హమ్మద్('స'అస)ను, ఇద్దరినీ దైవప్రవక్తలని నమ్మరు. మరియు క్రైస్తవులు ము'హమ్మద్ ('స'అస)ను దైవప్రవక్తని నమ్మరు. కాబట్టి ఒక ముస్లిం స్త్రీ యూదుణ్ణి, లేక క్రైస్తవుణ్ణి పెండ్లి చేసుకుంటే, ఆమె వారింట్లో ము'హమ్మద్ ('స'అస) పట్ల దూషణలు ఎలా వినగలదు?

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا قُمۡتُمۡ إِلَى ٱلصَّلَوٰةِ
فَٱغۡسِلُواْ وُجُوهَكُمۡ وَأَيۡدِيَكُمۡ إِلَى ٱلۡمَرَافِقِ
وَٱمۡسَحُواْ بِرُءُوسِكُمۡ وَأَرۡجُلَكُمۡ إِلَى ٱلۡكَعۡبَيۡنِۚ وَإِن
كُنتُمۡ جُنُبٗا فَٱطَّهَّرُواْۚ وَإِن كُنتُم مَّرۡضَىٰٓ
أَوۡ عَلَىٰ سَفَرٍ أَوۡ جَآءَ أَحَدٞ مِّنكُم مِّنَ ٱلۡغَآئِطِ
أَوۡ لَٰمَسۡتُمُ ٱلنِّسَآءَ فَلَمۡ تَجِدُواْ مَآءٗ فَتَيَمَّمُواْ
صَعِيدٗا طَيِّبٗا فَٱمۡسَحُواْ بِوُجُوهِكُمۡ وَأَيۡدِيكُم
مِّنۡهُۚ مَا يُرِيدُ ٱللَّهُ لِيَجۡعَلَ عَلَيۡكُم مِّنۡ حَرَجٖ
وَلَٰكِن يُرِيدُ لِيُطَهِّرَكُمۡ وَلِيُتِمَّ نِعۡمَتَهُۥ
عَلَيۡكُمۡ لَعَلَّكُمۡ تَشۡكُرُونَ ٦

6. ఓ విశ్వాసులారా! మీరు నమా'జ్‌కు లేచినప్పుడు, మీ ముఖాలను, మరియు మీ చేతులను మోచేతులవరకు కడుక్కోండి. మరియు మీ తలలను (తడిచేతులతో) తుడుచుకోండి. మరియు మీ కాళ్ళను చీల మండల వరకు కడుక్కోండి.[14] మరియు మీకు ఇంద్రియస్ఖలనం (జునుబ్) అయిఉంటే, స్నానం ('గుస్ల్) చేయండి. మరియు మీరు అస్వస్థులై ఉన్నా, లేక ప్రయాణంలో ఉన్నా, లేక మీలో ఎవరైనా కాలకృత్యాలు తీర్చుకొని ఉన్నా, లేక మీరు స్త్రీలతో కలిసి (సంభోగం చేసి) ఉన్నా, అప్పుడు మీకు నీరు లభించని పక్షంలో పరిశుభ్రమైన మట్టితో తయమ్మమ్ చేయండి. అంటే, మీ ముఖాలను మరియు మీ చేతులను, దానితో (పరిశుభ్రమైన మట్టిపై స్పర్శించిన చేతులతో), రుద్దుకోండి.[15] మిమ్మల్ని కష్టపెట్టాలనేది అల్లాహ్ అభిమతం కాదు. మీరు కృతజ్ఞులుకావాలని ఆయన, మిమ్మల్ని శుద్ధపరచి మీపై తన అనుగ్రహాన్ని పూర్తిచేయ గోరుతున్నాడు.

وَٱذۡكُرُواْ نِعۡمَةَ ٱللَّهِ عَلَيۡكُمۡ وَمِيثَٰقَهُ ٱلَّذِي
وَاثَقَكُم بِهِۦٓ إِذۡ قُلۡتُمۡ سَمِعۡنَا وَأَطَعۡنَاۖ
وَٱتَّقُواْ ٱللَّهَۚ إِنَّ ٱللَّهَ عَلِيمُۢ بِذَاتِ ٱلصُّدُورِ ٧

7. మరియు మీకు అల్లాహ్ చేసిన అనుగ్రహాన్ని మరియు ఆయన మీనుండి తీసుకున్న దృఢమైన ప్రమాణాన్ని జ్ఞాపకం చేసుకోండి. అప్పుడు మీరు: "మేము విన్నాము మరియు విధేయులమయ్యాము." అని అన్నారు. మరియు అల్లాహ్‌యందు భయ భక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, హృదయాలలో ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

---

14. చూడండి, 'స. బు'ఖారీ, పు-1, 'హ. నం. **138**.

15. చూడండి, **4:43**.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُونُوا۟ قَوَّٰمِينَ لِلَّهِ
شُهَدَآءَ بِٱلْقِسْطِ ۖ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَـَٔانُ
قَوْمٍ عَلَىٰٓ أَلَّا تَعْدِلُوا۟ ۚ ٱعْدِلُوا۟ هُوَ أَقْرَبُ
لِلتَّقْوَىٰ ۖ وَٱتَّقُوا۟ ٱللَّهَ ۚ إِنَّ ٱللَّهَ خَبِيرٌۢ بِمَا
تَعْمَلُونَ ﴿٨﴾

8. ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ కొరకు న్యాయంగా సాక్ష్యమివ్వటానికి స్థిరంగా నిలబడండి.[16] ఇతరుల పట్ల మీకున్న ద్వేషానికిలోనై, మీరు న్యాయాన్ని త్యజించ కండి. న్యాయంచేయండి, అది దైవభక్తికి సమీపమైనది. మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉండండి. నిశ్చయంగా, మీరు చేసేదంతా అల్లాహ్ ఎరుగును.

وَعَدَ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ ۙ
لَهُم مَّغْفِرَةٌ وَأَجْرٌ عَظِيمٌ ﴿٩﴾

9. మరియు విశ్వసించి సత్కార్యాలు చేసే వారికి క్షమాపణ మరియు గొప్ప ప్రతి ఫలం ఉన్నాయని అల్లాహ్ వాగ్దానం చేశాడు.

وَٱلَّذِينَ كَفَرُوا۟ وَكَذَّبُوا۟ بِـَٔايَٰتِنَآ أُو۟لَٰٓئِكَ
أَصْحَٰبُ ٱلْجَحِيمِ ﴿١٠﴾

10. మరియు ఎవరైతే సత్యతిరస్కారానికి పాల్పడి, మా సూచనలను అబద్ధాలని తిరస్కరిస్తారో! అలాంటి వారు భగభగ మండే నరకాగ్ని వాసులవుతారు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱذْكُرُوا۟ نِعْمَتَ ٱللَّهِ
عَلَيْكُمْ إِذْ هَمَّ قَوْمٌ أَن يَبْسُطُوٓا۟ إِلَيْكُمْ
أَيْدِيَهُمْ فَكَفَّ أَيْدِيَهُمْ عَنكُمْ ۖ وَٱتَّقُوا۟
ٱللَّهَ ۚ وَعَلَى ٱللَّهِ فَلْيَتَوَكَّلِ ٱلْمُؤْمِنُونَ ﴿١١﴾

11. ఓ విశ్వాసులారా! ఒక జాతి వారు (మీకు హాని చేయ సంకల్పించి) తమ చేతులను మీ వైపునకు చాచినపుడు, అల్లాహ్ వారి చేతులను మీనుండి తొలగించి మీకు చేసిన అనుగ్రహాన్ని జ్ఞప్తికితెచ్చుకోండి. అల్లాహ్‌యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు విశ్వాసులు అల్లాహ్‌పైననే నమ్మక ముంచుకుంటారు.(3/8)

وَلَقَدْ أَخَذَ ٱللَّهُ مِيثَٰقَ بَنِىٓ إِسْرَٰٓءِيلَ
وَبَعَثْنَا مِنْهُمُ ٱثْنَىْ عَشَرَ نَقِيبًا ۖ وَقَالَ ٱللَّهُ
إِنِّى مَعَكُمْ ۖ لَئِنْ أَقَمْتُمُ ٱلصَّلَوٰةَ وَءَاتَيْتُمُ
ٱلزَّكَوٰةَ وَءَامَنتُم بِرُسُلِى وَعَزَّرْتُمُوهُمْ
وَأَقْرَضْتُمُ ٱللَّهَ قَرْضًا حَسَنًا لَّأُكَفِّرَنَّ عَنكُمْ
سَيِّـَٔاتِكُمْ وَلَأُدْخِلَنَّكُمْ جَنَّٰتٍ تَجْرِى مِن
تَحْتِهَا ٱلْأَنْهَٰرُ ۚ فَمَن كَفَرَ بَعْدَ ذَٰلِكَ
مِنكُمْ فَقَدْ ضَلَّ سَوَآءَ ٱلسَّبِيلِ ﴿١٢﴾

12. * మరియు వాస్తవానికి అల్లాహ్ ఇస్రా'యీలు సంతతివారి నుండి దృఢమైన ప్రమాణాన్ని తీసుకున్నాడు. మరియు మేము వారిలో నుండి పన్నెండు మందిని (కనాన్‌కు) పోవటానికి నాయకులుగా నియమించాము.[17] మరియు అల్లాహ్ వారితో ఇలా అన్నాడు: "ఒకవేళ మీరు నమా'జ్ స్థిరంగా సలుపుతూ, విధి దానం ('జకాత్) చెల్లిస్తూ మరియు నా ప్రవక్తలను విశ్వసించి వారికి తోడ్పడుతూ, అల్లాహ్‌కు మంచి రుణాన్ని ఇస్తూవుంటే! నిశ్చయంగా, నేను మీకు

---

16. చూడండి, **4:135**.

17. చూడండి, **5:20-26**.

తోడుగాఉంటాను. మరియు నిశ్చయంగా, నేను మీ నుండి మీ పాపాలను తొలగిస్తాను మరియు నిశ్చయంగా మిమ్మల్ని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గ వనాలలో ప్రవేశింపజేస్తాను. కానీ, దీని తరువాత మీలో ఎవడు సత్యతిరస్కార వైఖరిని అవలంబిస్తాడో! అతడు వాస్తవంగా, సరైనమార్గం నుండి తప్పిపోయిన వాడే!"

13. ఆ పిదప వారు తాము చేసిన ఒడంబడికను భంగం చేసినందుకు, మేము వారిని శపించాము (బహిష్కరించాము) మరియు వారిహృదయాలను కఠినంచేశాము. వారు పదాలను తారుమారుచేసి వాటిఅర్థాన్ని, సందర్భాన్ని పూర్తిగా మార్చివేసేవారు.[18] వారికి ఇవ్వబడిన బోధనలలో అధికభాగాన్ని మరచిపోయారు. అనుదినం వారిలో ఏ కొందరో తప్ప, పలువురు చేసే ద్రోహాన్ని గురించి నీకు తెలుస్తూనే ఉంది. కనుక వారిని మన్నించు మరియు వారిచేష్టలనుఉపేక్షించు. నిశ్చయంగా అల్లాహ్ సజ్జనులను ప్రేమిస్తాడు.

فَبِمَا نَقْضِهِم مِّيثَاقَهُمْ لَعَنَّاهُمْ وَجَعَلْنَا قُلُوبَهُمْ قَاسِيَةً ۖ يُحَرِّفُونَ الْكَلِمَ عَن مَّوَاضِعِهِ ۙ وَنَسُوا حَظًّا مِّمَّا ذُكِّرُوا بِهِ ۚ وَلَا تَزَالُ تَطَّلِعُ عَلَىٰ خَائِنَةٍ مِّنْهُمْ إِلَّا قَلِيلًا مِّنْهُمْ ۖ فَاعْفُ عَنْهُمْ وَاصْفَحْ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿١٣﴾

14. "మేము క్రైస్తవులము." అని అనే వారి నుంచి కూడా మేము దృఢమైన ప్రమాణం తీసుకున్నాము; కాని వారు తమకు ఇవ్వబడిన బోధనలలో అధికభాగాన్ని మరచి పోయారు; కావున తీర్పుదినంవరకు వారి మధ్య విరోధాన్ని మరియు ద్వేషాన్ని కల్గించాము. మరియు త్వరలోనే అల్లాహ్ వారు చేస్తూవచ్చిన కర్మలను గురించి వారికి తెలియజేస్తాడు.

وَمِنَ الَّذِينَ قَالُوا إِنَّا نَصَارَىٰ أَخَذْنَا مِيثَاقَهُمْ فَنَسُوا حَظًّا مِّمَّا ذُكِّرُوا بِهِ فَأَغْرَيْنَا بَيْنَهُمُ الْعَدَاوَةَ وَالْبَغْضَاءَ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ ۚ وَسَوْفَ يُنَبِّئُهُمُ اللَّهُ بِمَا كَانُوا يَصْنَعُونَ ﴿١٤﴾

15. ఓ గ్రంథప్రజలారా! వాస్తవంగా మా ప్రవక్త (ము'హమ్మద్) మీ వద్దకు వచ్చి వున్నాడు; మీరు కప్పిపుచ్చుతూ ఉండిన గ్రంథం(బైబిల్)లోని ఎన్నో విషయాలను అతను మీకు బహిర్గతం చేస్తున్నాడు; మరియు ఎన్నో విషయాలను ఉపేక్షిస్తున్నాడు. వాస్తవంగా మీకొరకు అల్లాహ్ తరఫునుండి ఒక

يَا أَهْلَ الْكِتَابِ قَدْ جَاءَكُمْ رَسُولُنَا يُبَيِّنُ لَكُمْ كَثِيرًا مِّمَّا كُنتُمْ تُخْفُونَ مِنَ الْكِتَابِ وَيَعْفُو عَن كَثِيرٍ ۚ قَدْ جَاءَكُم مِّنَ اللَّهِ نُورٌ وَكِتَابٌ مُّبِينٌ ﴿١٥﴾

---

18. చూడండి, 4:46.

జ్యోతి మరియు ఒక స్పష్టమైన గ్రంథం (ఈ ఖుర్ఆన్) వచ్చివున్నది.[19]

يَّهۡدِىۡ بِهِ اللّٰهُ مَنِ اتَّبَعَ رِضۡوَانَهٗ سُبُلَ السَّلٰمِ وَيُخۡرِجُهُمۡ مِّنَ الظُّلُمٰتِ اِلَى النُّوۡرِ بِاِذۡنِهٖ وَيَهۡدِيۡهِمۡ اِلٰى صِرَاطٍ مُّسۡتَقِيۡمٍ ﴿۱۶﴾

16. దాని ద్వారా అల్లాహ్! తన ప్రీతిని పొందగోరే వారికి శాంతి పథాలను చూపుతాడు మరియు తన ఆజ్ఞతో వారిని అంధకారంనుండి వెలుగులోకి తెచ్చి వారికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

لَقَدۡ كَفَرَ الَّذِيۡنَ قَالُوۡۤا اِنَّ اللّٰهَ هُوَ الۡمَسِيۡحُ ابۡنُ مَرۡيَمَؕ قُلۡ فَمَنۡ يَّمۡلِكُ مِنَ اللّٰهِ شَيۡـًٔـا اِنۡ اَرَادَ اَنۡ يُّهۡلِكَ الۡمَسِيۡحَ ابۡنَ مَرۡيَمَ وَاُمَّهٗ وَمَنۡ فِى الۡاَرۡضِ جَمِيۡعًا ؕ وَلِلّٰهِ مُلۡكُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ وَمَا بَيۡنَهُمَا ؕ يَخۡلُقُ مَا يَشَآءُ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ‏ ﴿۱۷﴾

17. "నిశ్చయంగా, మర్యమ్ కుమారుడైన మసీ'హ్(క్రీస్తు)యే అల్లాహ్!" అని అనేవారు నిస్సందేహంగా! సత్యతిరస్కారులు. (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: "అల్లాహ్ గనక మర్యమ్ కుమారుడైన మసీ'హ్(క్రీస్తు)ను అతని తల్లిని మరియు భూమిపై ఉన్న వారందరినీ, నాశనం చేయగోరితే, ఆయనను ఆపగల శక్తి ఎవరికి ఉంది? మరియు ఆకాశాలలోను, భూమిలోను మరియు వాటి మధ్య ఉన్న సమస్తం మీద ఆధిపత్యం అల్లాహ్‌దే. ఆయన తాను కోరినది సృష్టిస్తాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు."[20]

وَقَالَتِ الۡيَهُوۡدُ وَالنَّصٰرٰى نَحۡنُ اَبۡنٰٓؤُا اللّٰهِ وَاَحِبَّآؤُهٗ ؕ قُلۡ فَلِمَ يُعَذِّبُكُمۡ بِذُنُوۡبِكُمۡ ؕ بَلۡ اَنۡتُمۡ بَشَرٌ مِّمَّنۡ خَلَقَ ؕ يَغۡفِرُ لِمَنۡ يَّشَآءُ وَيُعَذِّبُ مَنۡ يَّشَآءُ ؕ وَلِلّٰهِ مُلۡكُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ وَمَا بَيۡنَهُمَا وَاِلَيۡهِ الۡمَصِيۡرُ‏ ﴿۱۸﴾

18. మరియు యూదులు మరియు క్రైస్తవులు ఇలా అంటారు: "మేము అల్లాహ్ సంతానం మరియు ఆయనకు ప్రియమైన వారము."[21] (వారితో) ఇలా అను: "అయితే, ఆయన మీ పాపాలకు మిమ్మల్ని ఎందుకు శిక్షిస్తున్నాడు? అలాకాదు, మీరు కూడ ఆయన పుట్టించిన మానవులలో ఒకరు మాత్రమే! ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు మరియు తాను కోరిన వారిని శిక్షిస్తాడు. మరియు ఆకాశాలలో,

---

19. నూరున్ వ *కితాబుమ్ముబీన్:* ఇక్కడ ఈ రెండు పదాలు దివ్యఖుర్ఆన్‌ను సంబోధిస్తున్నాయి, అనే విషయం తరువాత వచ్చే **16**వ ఆయత్ నుండి విషదమవుతోంది.

20. చూడండి, **4:171**.

21. యూదులు 'ఉజైర్ ('అ.స.)ను మరియు క్రైస్తవులు 'ఈసా ('అ.స.)ను అల్లాహ్; లేక అల్లాహుతా'ఆలా కుమారులు అంటారు. మరియు యూదులు తమనుతాము అల్లాహుతా'ఆలా సంతానంగా చెప్పుకుంటారు. ఈ ఆయత్ వారి ఈ వాదాన్ని ఖండిస్తోంది.

భూమిలో మరియు వాటి మధ్య ఉన్న సమస్తం మీద సామ్రాజ్యాధిపత్యం అల్లాహ్‌దే. మరియు ఆయన వైపునకే (అందరికీ) మరలిపోవలసి ఉంది."

19. ఓ గ్రంథప్రజలారా! ప్రవక్తలు రావటం, ఆగిపోయిన కొంతకాలం తరువాత, మీకు అంతా స్పష్టంగా తెలుపటానికి, వాస్తవంగా మా సందేశహరుడు (ము'హమ్మద్) మీ వద్దకు వచ్చాడు. మీరు: "మా వద్దకు శుభవార్త వినిపించే వాడు మరియు హెచ్చరికలు చేసేవాడు ఎవ్వడూ రాలేదు." అని అనకూడదని. నిస్సందేహంగా ఇప్పుడు మీకు శుభవార్త వినిపించేవాడు మరియు హెచ్చరికలు చేసేవాడు వచ్చి వున్నాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ قَدۡ جَآءَكُمۡ رَسُولُنَا يُبَيِّنُ لَكُمۡ عَلَىٰ
فَتۡرَةٖ مِّنَ ٱلرُّسُلِ أَن تَقُولُواْ مَا جَآءَنَا مِنۢ بَشِيرٖ
وَلَا نَذِيرٖۖ فَقَدۡ جَآءَكُم بَشِيرٞ وَنَذِيرٞۗ وَٱللَّهُ عَلَىٰ
كُلِّ شَيۡءٖ قَدِيرٞ ١٩

20. మరియు మూసా తన జాతి ప్రజలతో ఇలా అన్నది (జ్ఞాపకంచేసుకోండి): "నా జాతి ప్రజలారా! అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకోండి; ఆయన మీలోనుండి ప్రవక్తలను ఆవిర్భవింపజేశాడు మరియు మిమ్మల్ని సార్వభౌములుగా చేశాడు.[22] మరియు (ఆ కాలంలో) ప్రపంచంలో ఎవ్వరికీ ప్రసాదించని వాటిని (అనుగ్రహాలను) మీకు ప్రసాదించాడు.

وَإِذۡ قَالَ مُوسَىٰ لِقَوۡمِهِۦ يَٰقَوۡمِ ٱذۡكُرُواْ نِعۡمَةَ ٱللَّهِ
عَلَيۡكُمۡ إِذۡ جَعَلَ فِيكُمۡ أَنۢبِيَآءَ وَجَعَلَكُم مُّلُوكٗا
وَءَاتَىٰكُم مَّا لَمۡ يُؤۡتِ أَحَدٗا مِّنَ ٱلۡعَٰلَمِينَ ٢٠

21. "నా జాతి ప్రజలారా! అల్లాహ్ మీ కొరకు వ్రాసి ఉంచిన పవిత్ర భూమి (ఫలస్తీన్)లో ప్రవేశించండి. వెనుకకు మరలి రాకండి, అలాచేస్తే నష్టపడి తిరిగి రాగలరు."

يَٰقَوۡمِ ٱدۡخُلُواْ ٱلۡأَرۡضَ ٱلۡمُقَدَّسَةَ ٱلَّتِي كَتَبَ
ٱللَّهُ لَكُمۡ وَلَا تَرۡتَدُّواْ عَلَىٰٓ أَدۡبَارِكُمۡ فَتَنقَلِبُواْ
خَٰسِرِينَ ٢١

---

22. ఉదాహరణకు సులైమాన్ ('అ.స.) ప్రవక్త మరియు సార్వభౌముడు (రాజు) కూడా దీనితో విశదమయ్యేదేమిటంటే అల్లాహ్ (సు.తా.)యే రాజులను కూడా ఎన్నుకుంటాడు.

قَالُوا يٰمُوسٰىٓ اِنَّ فِيهَا قَوْمًا جَبَّارِيْنَ ۖ وَاِنَّا لَنْ نَّدْخُلَهَا حَتّٰى يَخْرُجُوْا مِنْهَا ۚ فَاِنْ يَّخْرُجُوْا مِنْهَا فَاِنَّا دٰخِلُوْنَ ﴿٢٢﴾

22. (అప్పుడు) వారన్నారు: "ఓ మూసా! నిశ్చయంగా, అందులో బలిష్ఠులైన ప్రజలు (అమాలేకీయులు) ఉన్నారు. మరియు వారు అక్కడినుండి వెళ్ళిపోనంతవరకు, మేము అందులో ఏ మాత్రమూ ప్రవేశించము; ఒకవేళ వారు వెళ్ళిపోతే మేము తప్పక ప్రవేశిస్తాము."

قَالَ رَجُلٰنِ مِنَ الَّذِيْنَ يَخَافُوْنَ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمَا ادْخُلُوْا عَلَيْهِمُ الْبَابَ ۚ فَاِذَا دَخَلْتُمُوْهُ فَاِنَّكُمْ غٰلِبُوْنَ ۚ وَعَلَى اللّٰهِ فَتَوَكَّلُوْٓا اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿٢٣﴾

23. (అప్పుడు) భయపడేవారిలో నుండి అల్లాహ్ అనుగ్రహం పొందిన ఇద్దరువ్యక్తులు అన్నారు: "ద్వారంనుండిపోయి వారిపై దాడి చేయండి.[23] మీరు లోనికి ప్రవేశించారంటే నిశ్చయంగా, విజయం మీదే! మీరు వాస్తవానికి విశ్వసించిన వారే అయితే! అల్లాహ్‌పైననే నమ్మకం ఉంచుకోండి."

قَالُوْا يٰمُوْسٰىٓ اِنَّا لَنْ نَّدْخُلَهَآ اَبَدًا مَّا دَامُوْا فِيْهَا فَاذْهَبْ اَنْتَ وَرَبُّكَ فَقَاتِلَآ اِنَّا هٰهُنَا قٰعِدُوْنَ ﴿٢٤﴾

24. వారన్నారు: "ఓ మూసా! వారు అందు ఉన్నంతవరకు మేము అందులో ఎన్నటికీ ప్రవేశించము. కావున నీవు మరియు నీ ప్రభువు పోయి పోరాడండి, మేము నిశ్చయంగా, ఇక్కడే కూర్చుని ఉంటాము."

قَالَ رَبِّ اِنِّيْ لَآ اَمْلِكُ اِلَّا نَفْسِيْ وَاَخِيْ فَافْرُقْ بَيْنَنَا وَبَيْنَ الْقَوْمِ الْفٰسِقِيْنَ ﴿٢٥﴾

25. (దానికి మూసా) అన్నాడు: "ఓ నా ప్రభూ! నాకు నాపై మరియు నా సోదరునిపై మాత్రమే అధికారం గలదు. కావున నీవు మా మధ్య మరియు ఈ అవిధేయుల మధ్య తీర్పుచేయి (మమ్మల్ని ఈ అవిధేయుల నుండి దూరంచేయి)."

قَالَ فَاِنَّهَا مُحَرَّمَةٌ عَلَيْهِمْ اَرْبَعِيْنَ سَنَةً ۚ يَتِيْهُوْنَ فِى الْاَرْضِ ۗ فَلَا تَاْسَ عَلَى الْقَوْمِ الْفٰسِقِيْنَ ﴿٢٦﴾

26. (అల్లాహ్) అన్నాడు: "ఇక నిశ్చయంగా ఆ భూమి వారికొరకు నలభై సంవత్సరాల వరకు నిషేధింపబడింది. వారు దేశదిమ్మరులై ఈ భూమిలో తిరుగుతూ ఉంటారు.[24] కావున

---

23. ఆ ఇద్దరువ్యక్తులు యూషాబిన్ నూన్ మరియు కాలిబ్ బిన్ యూ'హన్నా (Joshua & Caleb). వీరు కానన్‌ను పరిశీలించటానికి ఎన్నుకోబడిన పన్నెండు మందిలో నుండి ఇద్దరు.

24. ఆ భూమి పేరు 'తైహ్' మైదానం. నలభై సంవత్సరాల వరకు యూదులు ఆ మైదానంలో తిరుగుతూ ఉండి, చివరకు ఫలస్తీన్‌లోకి ప్రవేశించినప్పుడు మూసా ('అ.స.) అనుచరులలో కేవలం ఈ ఇద్దరు పెద్దలే మిగిలారు. యూషా బిన్ నూన్, మూసా ('అ.స.) తరువాత, అతని స్థానంలో 'ఖలీఫా అయ్యారు. కాలిబ్ బిన్ యూ'హన్నా అతనికి కుడిభుజం అయ్యారు.

అవిధేయులైన జనులను గురించి నీవు చింతించకు." (1/2)

27. * మరియు వారికి ఆదమ్ యొక్క ఇద్దరు కుమారులు[25] (హాబిల్ మరియు ఖాబిల్‌ల) యథార్థకథను వినిపించు. వారిద్దరు (అల్లాహ్‌కు) బలి (ఖుర్బాని) ఇచ్చినప్పుడు ఒకని(హాబీల్)బలి స్వీకరించబడింది మరియు రెండవవాని(ఖాబీల్) బలి స్వీకరించబడలేదు. (ఖాబీల్) అన్నాడు: "నిశ్చయంగా నేను నిన్ను చంపుతాను." (దానికి హాబీల్) అన్నాడు: "నిశ్చయంగా, అల్లాహ్ భయభక్తులు గలవారి (బలినే) స్వీకరిస్తాడు.

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ ابْنَيْ اٰدَمَ بِالْحَقِّ ۘ اِذْ قَرَّبَا قُرْبَانًا فَتُقُبِّلَ مِنْ اَحَدِهِمَا وَلَمْ يُتَقَبَّلْ مِنَ الْاٰخَرِ ؕ قَالَ لَاَقْتُلَنَّكَ ؕ قَالَ اِنَّمَا يَتَقَبَّلُ اللّٰهُ مِنَ الْمُتَّقِيْنَ ۝٢٧

28. ఒకవేళ నీవు నన్ను చంపటానికి నీ చేయి నా వైపుకు ఎత్తినా! నేను నిన్ను చంపటానికి నాచేయి నీవైపుకుఎత్తను. (ఎందు కంటే) నిశ్చయంగా, నేను సర్వలోకాలకు పోషకుడైన అల్లాహ్‌కు భయపడుతున్నాను.

لَئِنْۢ بَسَطْتَّ اِلَيَّ يَدَكَ لِتَقْتُلَنِيْ مَاۤ اَنَا بِبَاسِطٍ يَّدِيَ اِلَيْكَ لِاَقْتُلَكَ ۚ اِنِّيْۤ اَخَافُ اللّٰهَ رَبَّ الْعٰلَمِيْنَ ۝٢٨

29. నీవు నీ పాపంతో సహా, నా పాపాన్నికూడా భరించి నరకవాసులలో ఒకడవు కావాలని నాకోరిక. మరియు ఇదే దుర్మార్గుల ప్రతిఫలం."

اِنِّيْۤ اُرِيْدُ اَنْ تَبُوْٓاَ بِاِثْمِيْ وَاِثْمِكَ فَتَكُوْنَ مِنْ اَصْحٰبِ النَّارِ ۚ وَذٰلِكَ جَزٰٓؤُا الظّٰلِمِيْنَ ۝٢٩

30. చివరికి అతడి మనస్సు అతడిని (తనసోదరుని) హత్యకు పురికొల్పింది, కావున అతడు తనసోదరుణ్ణి (హాబిల్‌ను) చంపి నష్టం పొందినవారిలో చేరిపోయాడు.

فَطَوَّعَتْ لَهٗ نَفْسُهٗ قَتْلَ اَخِيْهِ فَقَتَلَهٗ فَاَصْبَحَ مِنَ الْخٰسِرِيْنَ ۝٣٠

31. అప్పుడు అల్లాహ్ ఒక కాకిని పంపాడు; అది నేలను త్రవ్వి అతని సోదరుని శవాన్ని ఎలాదాచాలో చూపించింది. అతడు (ఖాబిల్): "అయ్యో, నాపాడుగాను! నేను ఈ కాకిపాటి వాణ్ణి కూడా కాలేకపోయాను! నా సోదరుని శవాన్ని దాచే (ఉపాయం) వెతకలేక పోయాను కదా!" అని వాపోయాడు. అప్పుడతడు పశ్చాత్తాప పడే వారిలో చేరిపోయాడు.

فَبَعَثَ اللّٰهُ غُرَابًا يَّبْحَثُ فِي الْاَرْضِ لِيُرِيَهٗ كَيْفَ يُوَارِيْ سَوْءَةَ اَخِيْهِ ؕ قَالَ يٰوَيْلَتٰۤى اَعَجَزْتُ اَنْ اَكُوْنَ مِثْلَ هٰذَا الْغُرَابِ فَاُوَارِيَ سَوْءَةَ اَخِيْ ۚ فَاَصْبَحَ مِنَ النّٰدِمِيْنَ ۝٣١

---

25. హాబిల్ మరియు ఖాబిల్ ఆదమ్ ('అ.స.) యొక్క ఇద్దరు కుమారులు. బైబిల్‌లో వీరు ఏబిల్ (Abel) మరియు కేన్(Cain)గా పేర్కొనబడ్డారు. హాబిల్ (Abel)ను ఖాబిల్ (Cain) చంపాడు.

مِنۡ اَجۡلِ ذٰلِكَ ۛۚ كَتَبۡنَا عَلٰى بَنِىۡۤ اِسۡرَآءِيۡلَ
اَنَّهٗ مَنۡ قَتَلَ نَفۡسًۢا بِغَيۡرِ نَفۡسٍ اَوۡ فَسَادٍ فِى
الۡاَرۡضِ فَكَاَنَّمَا قَتَلَ النَّاسَ جَمِيۡعًا ؕ وَمَنۡ
اَحۡيَاهَا فَكَاَنَّمَاۤ اَحۡيَا النَّاسَ جَمِيۡعًا ؕ وَلَقَدۡ
جَآءَتۡهُمۡ رُسُلُنَا بِالۡبَيِّنٰتِ ثُمَّ اِنَّ كَثِيۡرًا مِّنۡهُمۡ
بَعۡدَ ذٰلِكَ فِى الۡاَرۡضِ لَمُسۡرِفُوۡنَ ۝٣٢

32. ఈ కారణం వల్లనే మేము ఇస్రాయీ'ల్ సంతతి వారికి ఈ ఉత్తరువు ఇచ్చాము: "నిశ్చయంగా - ఒక వ్యక్తి (హత్యకు) బదులుగా గానీ లేదా భూమిలో కల్లోలం వ్యాపింప జేసినందుకు గానీ, గాక - ఎవడైనా ఒక వ్యక్తిని (అన్యాయంగా) చంపితే, అతడు సర్వమానవ జాతిని చంపినట్లే. మరియు ఎవడైనా ఒక మానవుని ప్రాణాన్ని కాపాడితే, అతడు సర్వమానవజాతి ప్రాణాలను కాపాడినట్లే!" మరియు వాస్తవానికి వారి వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొని మా ప్రవక్తలు వచ్చారు, అయినా వాస్తవానికి వారిలో పలువురు భూమిలో అక్రమాలు చేసేవారు.

اِنَّمَا جَزٰٓؤُا الَّذِيۡنَ يُحَارِبُوۡنَ اللّٰهَ وَرَسُوۡلَهٗ
وَيَسۡعَوۡنَ فِى الۡاَرۡضِ فَسَادًا اَنۡ يُّقَتَّلُوۡۤا اَوۡ
يُصَلَّبُوۡۤا اَوۡ تُقَطَّعَ اَيۡدِيۡهِمۡ وَاَرۡجُلُهُمۡ مِّنۡ
خِلَافٍ اَوۡ يُنۡفَوۡا مِنَ الۡاَرۡضِ ؕ ذٰلِكَ لَهُمۡ
خِزۡىٌ فِى الدُّنۡيَا وَلَهُمۡ فِى الۡاٰخِرَةِ عَذَابٌ
عَظِيۡمٌ ۝٣٣

33. నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్‌తో మరియు ఆయన ప్రవక్తతో పోరాడుతారో మరియు ధరణిలో కల్లోలం రేకెత్తించటానికి ప్రయత్నిస్తారో, అలాంటివారికి మరణశిక్ష విధించాలి; లేదా శిలువపై ఎక్కించాలి; లేదా వారి అభిముఖపక్షాల కాళ్ళు చేతులను నరికించాలి; లేదా వారిని దేశబహిష్కృతుల్ని చేయాలి. ఇది వారికి ఇహలోకంలో గల అవమానం. మరియు వారికి పరలోకంలో కూడా ఘోరశిక్ష ఉంటుంది -

اِلَّا الَّذِيۡنَ تَابُوۡا مِنۡ قَبۡلِ اَنۡ تَقۡدِرُوۡا
عَلَيۡهِمۡ ۚ فَاعۡلَمُوۡۤا اَنَّ اللّٰهَ غَفُوۡرٌ رَّحِيۡمٌ ۝٣٤

34. మీరు స్వాధీనపరచుకోకముందు పశ్చాత్తాపపడే వారు తప్ప! కావున మీరు నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత, అని తెలుసుకోండి.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَابۡتَغُوۡۤا
اِلَيۡهِ الۡوَسِيۡلَةَ وَجَاهِدُوۡا فِىۡ سَبِيۡلِهٖ
لَعَلَّكُمۡ تُفۡلِحُوۡنَ ۝٣٥

35. ఓ విశ్వాసులారా! అల్లాహ్‌యందు భయభక్తులు కలిగిఉండండి. మరియు ఆయన సాన్నిధ్యానికి చేరే మార్గాన్ని అన్వేషించండి.[26]

---

26. వసీల: మార్గం, అంటే తాను కోరిన దానిని పొందటానికి లేక దానికి సన్నిహితులవటానికి సహాయపడేది. అంటే దైవభీతి మరియు సద్వర్తన మరియు అల్లాహ్ (సు.తా.) 'హరాం చేసిన వాటినుండి దూరంగా ఉండటం. కాని మూర్ఖులు ఈ సత్యాన్ని విడిచి గోరీలలో ఉన్నవారిని తమకు వసీలాగా భావిస్తున్నారు. షరీ'అత్‌లో ఇలాంటి అపోహలకు ఎలాంటి స్థానంలేదు. ('స'హీ'హ్ బు'ఖారీ, కితాబ్ అల్ అ'జాన్ మరియు 'స'హీ'హ్ ముస్లిం, కితాబ్ అ'స్సలాహ్). అ'జాన్ తరువాత

మరియు ఆయన మార్గంలో నిరంతరం కృషిచేస్తే మీరు సాఫల్యం పొందవచ్చు![27]

إِنَّ الَّذِينَ كَفَرُوا لَوْ أَنَّ لَهُم مَّا فِي الْأَرْضِ جَمِيعًا وَمِثْلَهُ مَعَهُ لِيَفْتَدُوا بِهِ مِنْ عَذَابِ يَوْمِ الْقِيَامَةِ مَا تُقُبِّلَ مِنْهُمْ ۖ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٣٦﴾

36. నిశ్చయంగా, సత్యతిరస్కారులైన వారు తీర్పుదినాన గల శిక్ష నుండి తప్పించుకోవటానికి - వారివద్ద ఉంటే - భూమిలో ఉన్న సమస్తాన్ని దానితో పాటు మరి అంత (ధనాన్ని) కూడా, విమోచనాధనంగా ఇవ్వగోరుతారు కాని అది స్వీకరించబడదు. మరియు వారికి అతి బాధాకరమైన శిక్ష ఉంటుంది.[28]

يُرِيدُونَ أَن يَخْرُجُوا مِنَ النَّارِ وَمَا هُم بِخَارِجِينَ مِنْهَا ۖ وَلَهُمْ عَذَابٌ مُّقِيمٌ ﴿٣٧﴾

37. వారు నరకాగ్నినుండి బయటికి రాగోరు తారు, కాని వారు దానినుండి బయటికి రాజాలరు. మరియు వారికి ఎడతెగని శిక్ష ఉంటుంది.[29]

وَالسَّارِقُ وَالسَّارِقَةُ فَاقْطَعُوا أَيْدِيَهُمَا جَزَاءً بِمَا كَسَبَا نَكَالًا مِّنَ اللَّهِ ۗ وَاللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٣٨﴾

38. మరియు పురుషుడు దొంగఅయినా, లేదా స్త్రీ దొంగఅయినా, వారి చేతులను నరికివేయండి. ఇది వారి కర్మలకు గుణపాఠంగా, అల్లాహ్ నిర్ణయించిన ప్రతిఫలం (శిక్ష).[30] మరియు అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహావివేచనాపరుడు.

చదువవలసిన దు'ఆయే వసీలా అది: "అల్లాహుమ్మ రబ్బ హాజి హిద్ద'అవతి త్తామ్మతి, వ'స్సలాతిల్ ఖాయి'మతి, ఆతి ము'హమ్మదన్ వసీలత వల్ ఫ'దీలత, వబ్'అస్హు మఖామమ్ మ'హ్మూ దల్లజీ' వఅద్తహు." స్వర్గంలో నబీ ('స'అస)కు ప్రసాదింపబడిన మఖామె మ'హమూద్ కూడా వసీల అనబడుతుంది. కావున ఎవడైతే అ'జాన్ తరువాత పై దు'ఆ చేస్తాడో అతడు నా సిఫారస్‌కు యోగ్యుడవుతాడు అని మహాప్రవక్త ('స'అస) అన్నారు.

27. చూడండి, **2:186**.

28. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-**8,** 'హదీస్' నం. **546**.

29. ఈ ఆయత్ సత్యతిరస్కారులను గురించి ఉంది. ఎందుకంటే ముఅ'మిన్‌లను చివరకు నరకాగ్ని నుండి బయటకు తీయటం జరుగుతుంది. ఇది 'హదీస్'లలో పేర్కొనబడింది.

30. ఈ శిక్ష వివరాలను గురించి 'హదీస్', ఫిఖ్ మరియు తఫాసీర్ పుస్తకాలను చదవాలి. ఇస్లాంలో ఈ విధంగా కఠిన శిక్షలు ఉండటంవల్లనే ఇస్లామియా శాసనం పాటించే దేశాలలో - ఎక్కడైతే ఇంతవరకు షరీ'అత్ శాసనమే అమలులో ఉందో - ఉన్నంత శాంతి భద్రతలు, సుఖసంతోషాలు మరే ఇతర 'గైరు షరీ'అత్ శాసనాలు పాటించే దేశాలలో లేవు. ఉదా: స'ఊదీ 'అరేబియా.

فَمَنْ تَابَ مِنْ بَعْدِ ظُلْمِهٖ وَاَصْلَحَ فَاِنَّ اللّٰهَ يَتُوْبُ عَلَيْهِ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۳۹﴾

39. ఎవడు నేరం చేసిన తరువాత పశ్చాత్తాప పడి తనను తాను సవరించు కుంటాడో! నిశ్చయంగా అల్లాహ్ అలాంటి వాని పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ يُعَذِّبُ مَنْ يَّشَآءُ وَيَغْفِرُ لِمَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿۴۰﴾

40. ఏమీ? నిశ్చయంగాభూమ్యాకాశాలపై ఆధిపత్యం అల్లాహ్‌దేనని నీకు తెలియదా? ఆయన తానుకోరినవారిని శిక్షిస్తాడు మరియు తాను కోరినవారిని క్షమిస్తాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు. (**5/8**)

يٰۤاَيُّهَا الرَّسُوْلُ لَا يَحْزُنْكَ الَّذِيْنَ يُسَارِعُوْنَ فِى الْكُفْرِ مِنَ الَّذِيْنَ قَالُوْۤا اٰمَنَّا بِاَفْوَاهِهِمْ وَلَمْ تُؤْمِنْ قُلُوْبُهُمْ ۛۚ وَمِنَ الَّذِيْنَ هَادُوْا ۛۚ سَمّٰعُوْنَ لِلْكَذِبِ سَمّٰعُوْنَ لِقَوْمٍ اٰخَرِيْنَ ۙ لَمْ يَاْتُوْكَ ؕ يُحَرِّفُوْنَ الْكَلِمَ مِنْ بَعْدِ مَوَاضِعِهٖ ۚ يَقُوْلُوْنَ اِنْ اُوْتِيْتُمْ هٰذَا فَخُذُوْهُ وَاِنْ لَّمْ تُؤْتَوْهُ فَاحْذَرُوْا ؕ وَمَنْ يُّرِدِ اللّٰهُ فِتْنَتَهٗ فَلَنْ تَمْلِكَ لَهٗ مِنَ اللّٰهِ شَيْـًٔـا ؕ اُولٰٓٮِٕكَ الَّذِيْنَ لَمْ يُرِدِ اللّٰهُ اَنْ يُّطَهِّرَ قُلُوْبَهُمْ ؕ لَهُمْ فِى الدُّنْيَا خِزْىٌ ۖۚ وَّلَهُمْ فِى الْاٰخِرَةِ عَذَابٌ عَظِيْمٌ ﴿۴۱﴾

41. * ఓ ప్రవక్తా! సత్యతిరస్కారంలోకి పరుగులు తీసేవారివల్ల నీవు దుఃఖపడకు. అలాంటివారు: "మేము విశ్వసించాము." అని తమనోటితో మాత్రమే అంటారు, కాని వారి హృదయాలు విశ్వసించలేదు. మరియు యూదులలో కొందరు అసత్యాలను కుతూహలంతో వినేవారున్నారు మరియు నీ వద్దకు ఎన్నడూరాని ఇతర ప్రజలకు (అందజేయ టానికి) మీమాటలు వినేవారున్నారు. వారు పదాల అర్థాలను మార్చి, వాటి సందర్భాలకు భిన్నంగా తీసుకుని ఇలా అంటారు: "మీకు ఈ విధమైన (సందేశం) ఇస్తేనే స్వీకరించండి మరియు ఇలాంటిది ఇవ్వకపోతే, జాగ్రత్త పడండి!" మరియు అల్లాహ్ ఎవరిని పరీక్షించ దలచాడో (తప్పుదారిలో వదలదలచాడో) వారిని అల్లాహ్ నుండి తప్పించటానికి నీవు ఏమీ చేయలేవు. ఎవరి హృదయాలను అల్లాహ్ పరిశుద్ధపరచ గోరలేదో అలాంటి వారు వీరే. వారికి ఇహ లోకంలో అవమానం ఉంటుంది. మరియు వారికి పరలోకంలో ఘోరశిక్ష ఉంటుంది.

سَمّٰعُوْنَ لِلْكَذِبِ اَكّٰلُوْنَ لِلسُّحْتِ ؕ فَاِنْ جَآءُوْكَ فَاحْكُمْ بَيْنَهُمْ اَوْ اَعْرِضْ عَنْهُمْ ۚ وَاِنْ تُعْرِضْ عَنْهُمْ فَلَنْ يَّضُرُّوْكَ شَيْـًٔا ؕ وَاِنْ حَكَمْتَ فَاحْكُمْ بَيْنَهُمْ بِالْقِسْطِ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُقْسِطِيْنَ ﴿٤٢﴾

42. వారు అబద్ధాన్ని వినేవారు మరియు నిషిద్ధమైన దానిని తినేవారు. కావున వారు నీ వద్దకు (న్యాయానికి) వస్తే, నీవు (ఇష్టపడితే) వారిమధ్య తీర్పుచేయి, లేదా ముఖం త్రిప్పుకో. నీవు వారి నుండి విముఖుడవైతే వారు నీకేమీ హానిచేయలేరు. నీవు వారిమధ్య తీర్పుచేస్తే, న్యాయంగా మాత్రమే తీర్పు చేయి. నిశ్చయంగా, అల్లాహ్ న్యాయ బద్ధులైనవారిని ప్రేమిస్తాడు.

وَكَيْفَ يُحَكِّمُوْنَكَ وَعِنْدَهُمُ التَّوْرٰىةُ فِيْهَا حُكْمُ اللّٰهِ ثُمَّ يَتَوَلَّوْنَ مِنْۢ بَعْدِ ذٰلِكَ ؕ وَمَآ اُولٰٓئِكَ بِالْمُؤْمِنِيْنَ ﴿٤٣﴾

43. మరియు అల్లాహ్ ఉత్తరువులున్న 'తౌరాత్ గ్రంథం వారివద్ద ఉన్నప్పటికీ వారు తీర్పుకొరకు, నీ వద్దకు ఎందుకు వస్తున్నారు? ఆ తరువాత కూడా వారు దాని నుండి తిరిగిపోతున్నారు. మరియు ఇలాంటి వారు (నిజానికి) విశ్వసించినవారు కారు.

اِنَّآ اَنْزَلْنَا التَّوْرٰىةَ فِيْهَا هُدًى وَّنُوْرٌ ۚ يَحْكُمُ بِهَا النَّبِيُّوْنَ الَّذِيْنَ اَسْلَمُوْا لِلَّذِيْنَ هَادُوْا وَالرَّبّٰنِيُّوْنَ وَالْاَحْبَارُ بِمَا اسْتُحْفِظُوْا مِنْ كِتٰبِ اللّٰهِ وَكَانُوْا عَلَيْهِ شُهَدَآءَ ۚ فَلَا تَخْشَوُا النَّاسَ وَاخْشَوْنِ وَلَا تَشْتَرُوْا بِاٰيٰتِيْ ثَمَنًا قَلِيْلًا ؕ وَمَنْ لَّمْ يَحْكُمْ بِمَآ اَنْزَلَ اللّٰهُ فَاُولٰٓئِكَ هُمُ الْكٰفِرُوْنَ ﴿٤٤﴾

44. నిశ్చయంగా, మేము తౌరాత్‌ను (మూసాపై) అవతరింపజేశాము. అందులో మార్గదర్శకత్వం మరియు జ్యోతి ఉన్నాయి. అల్లాహ్‌కు విధేయులైన (ముస్లింలైన) ప్రవక్తలు దానిని అనుసరించి, యూదుల మధ్య తీర్పుచేస్తూ ఉండేవారు.[31] అదేవిధంగా ధర్మవేత్తలు (రబ్బానియ్యూన్) మరియు యూద మతాచారులు (అ'హ్బార్‌లు) కూడా (తీర్పుచేస్తూ ఉండేవారు). ఎందుకంటే వారు అల్లాహ్‌గ్రంథానికి రక్షకులుగా మరియు దానికి సాక్షులుగా నియమింపబడి ఉండేవారు. కావున మీరు (యూదులారా) మానవులకు భయ పడకండి. నాకే భయపడండి. నా సూక్తులను

31. యూదుల ప్రవక్తలందరూ అల్లాహ్ (సు.తా.)కు విధేయులైన వారే అంటే ముస్లింలే. ఆ ఇస్లాం వైపునకే దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) పిలుస్తున్నారు. ఈ ఇస్లాం ధర్మమే ఆదమ్ ('అ.స.) నుండి ప్రతి ప్రవక్త బోధించిన ధర్మం. ఇక హిందూ ధర్మానికి మూలమైన వేదాలు మరియు భగవద్గీత కూడా ఏకైక పరమేశ్వరునికి అంటే అల్లాహుతా'ఆలాకు మాత్రమే విధేయులై ఉండి, కేవలం ఆయననే ఆరాధించాలని బోధిస్తున్నాయి. ఆ పరమేశ్వరుడు, సంతానం లేనివాడు అని కూడా వివరిస్తున్నాయి. అంతేగాక పామరులే కల్పిత దైవాలను, సృష్టించబడిన వాటిని ఆరాధిస్తారని కూడా బోధిస్తున్నాయి.

(ఆయాత్‌లను) స్వల్పలాభాలకు అమ్ము కోకండి. మరియు ఎవరు అల్లాహ్ అవతరింప జేసిన (శాసనం) ప్రకారం తీర్పుచేయరో, అలాంటి వారే సత్యతిరస్కారులు.

وَكَتَبْنَا عَلَيْهِمْ فِيهَآ أَنَّ ٱلنَّفْسَ بِٱلنَّفْسِ وَٱلْعَيْنَ بِٱلْعَيْنِ وَٱلْأَنفَ بِٱلْأَنفِ وَٱلْأُذُنَ بِٱلْأُذُنِ وَٱلسِّنَّ بِٱلسِّنِّ وَٱلْجُرُوحَ قِصَاصٌ ۚ فَمَن تَصَدَّقَ بِهِۦ فَهُوَ كَفَّارَةٌ لَّهُۥ ۚ وَمَن لَّمْ يَحْكُم بِمَآ أَنزَلَ ٱللَّهُ فَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلظَّٰلِمُونَ ﴿٤٥﴾

45. మరియు ఆ గ్రంథం(తౌరాత్)లో వారికి మేము: "ప్రాణానికి బదులు ప్రాణం, కన్నుకు బదులు కన్ను, ముక్కుకు బదులు ముక్కు, చెవికి బదులు చెవి, పన్నుకు బదులు పన్ను మరియు గాయాలకు బదులుగా సరి సమానమైన ప్రతీకారం వ్రాశాము."[32] కాని ఎవరైనా దానిని క్షమిస్తే, అది అతనికి పాప పరిహారం (కఫ్ఫారా)! మరియు ఎవరు అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పు చేయరో అలాంటివారు! వారే దుర్మార్గులు.[33]

وَقَفَّيْنَا عَلَىٰٓ ءَاثَٰرِهِم بِعِيسَى ٱبْنِ مَرْيَمَ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ ٱلتَّوْرَىٰةِ ۖ وَءَاتَيْنَٰهُ ٱلْإِنجِيلَ فِيهِ هُدًى وَنُورٌ وَمُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ ٱلتَّوْرَىٰةِ وَهُدًى وَمَوْعِظَةً لِّلْمُتَّقِينَ ﴿٤٦﴾

46. మరియు మేము వారి (ఆ ప్రవక్తల) అడుగుజాడలను (ఆసా'రిహిమ్) అనుస రించే వాడు మరియు తౌరాత్‌లో మిగిలి ఉన్న సత్యాన్ని ధృవపరచేవాడయిన, మర్యమ్ కుమారుడు 'ఈసా(ఏసు)ను పంపాము.[34] మేము

---

32. ఈ శిక్షలకు చూడండి బైబిల్ (Old Testament), నిర్గమకాండం (Exodus), **21:23-36**.

33. పూర్వ గ్రంథప్రజలు తమ ధర్మగ్రంథానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అంటే అల్లాహ్ (సు.తా.) శాసనాన్ని అనుసరించటం లేదు. ఎవరైతే అల్లాహుతా'ఆలా శాసనాన్ని అనుసరించరో అలాంటి వారే "జాలిమూన్ - దుర్మార్గులు, ఫాసిఖూన్ - అవిధేయులు (దుష్టులు) మరియు కాఫిరూన్ - సత్య తిరస్కారులు అనబడతారు. అలాంటివారే అల్లాహుతా'ఆలా ఆగ్రహానికి గురిఅయ్యేవారు.

34. మూసా ('అ.స.)పై అవతరింపజేయబడిన తౌరాత్ గ్రంథం తరువాత అల్లాహ్ (సు.తా.) 'ఈసా ('అ.స.)పై ఇంజీల్‌ను అవతరింపజేశాడు. అతను తౌరాత్‌లో మిగిలి ఉన్న సత్యాన్ని ధృవపరి చారు. 'ఈసా ('అ.స.): "ఇస్రాయీ'ల్ సంతతిలోని దారితప్పిన గొర్రెల వద్దకే తప్ప ఇతరుల వద్దకు నేను పంపబడలేదు." అని అన్నారు. మత్తయి (Mathew), **15:24**. ఇక ము'హమ్మద్ ('స'అస) వచ్చారు. అతనిపై ఖుర్ఆన్ అవతరింపజేయబడింది. ఇది పూర్వగ్రంథాలలో మిగిలి ఉన్నసత్యాన్ని ధృవీకరిస్తుంది. ఈ ఖుర్ఆన్ **1400**సంవత్సరాలలో, దానిలోని ఒక్క అక్షరమైనా మార్చబడకుండా, దాని అసలు రూపంలో భద్ర పరచబడి ఉన్న ఏకైకదివ్యగ్రంథం. ఎందుకంటే పునరుత్థానదినంవరకు నేను ఈ ఖుర్ఆన్‌ను దాని అసలు రూపంలో భద్ర పరుస్తానని అల్లాహ్ (సు.తా.) వాగ్దానంచేశాడు. చూడండి, **15:9**. ఇది ర'హ్మతుల్లిల్ 'ఆలమీన్- అంటే సర్వలోకాల వారికి కారుణ్యం. ఇది సర్వలోకాలవారికొరకు అవతరింపజేయబడింది.

అతనికి ఇంజీల్ గ్రంథాన్ని ప్రసాదించాము. అందులో మార్గదర్శకత్వం మరియు జ్యోతి ఉన్నాయి మరియు అది తౌరాత్‌లో మిగిలి ఉన్న సత్యాన్ని ధృవీకరిస్తుంది మరియు దైవభీతి గల వారికి మార్గదర్శకత్వం మరియు హితోపదేశం కూడా!

47. మరియు ఇంజీల్ గ్రంథప్రజలను, అల్లాహ్! ఆ గ్రంథంలో అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పు చేయమను. మరియు ఎవరు అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పుచేయరో అలాంటివారు, వారే అవిధేయులు (దుష్టులు).[35]

وَلْيَحْكُمْ أَهْلُ الْإِنجِيلِ بِمَا أَنزَلَ اللَّهُ فِيهِ ۚ وَمَن لَّمْ يَحْكُم بِمَا أَنزَلَ اللَّهُ فَأُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ﴿٤٧﴾

48. మరియు (ఓ ప్రవక్తా!) మేము ఈ గ్రంథాన్ని నీ పై సత్యంతో అవతరింపజేశాము. ఇది పూర్వగ్రంథాలలో మిగిలిఉన్న సత్యాన్ని ధృవపరుస్తుంది. మరియు వాటిలో ఉన్న సత్యా సత్యాలను పరిష్కరిస్తుంది.[36] కావున నీవు, అల్లాహ్ అవతరింపజేసిన ఈ శాసనం ప్రకారం వారి మధ్య తీర్పుచెయ్యి. మరియు నీ వద్దకు వచ్చిన సత్యాన్ని విడిచి వారి కోరికలను అనుసరించకు.[37]

وَأَنزَلْنَا إِلَيْكَ الْكِتَابَ بِالْحَقِّ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ الْكِتَابِ وَمُهَيْمِنًا عَلَيْهِ ۖ فَاحْكُم بَيْنَهُم بِمَا أَنزَلَ اللَّهُ ۖ وَلَا تَتَّبِعْ أَهْوَاءَهُمْ عَمَّا جَاءَكَ مِنَ الْحَقِّ ۚ لِكُلٍّ جَعَلْنَا مِنكُمْ شِرْعَةً وَمِنْهَاجًا ۚ وَلَوْ شَاءَ اللَّهُ لَجَعَلَكُمْ أُمَّةً وَاحِدَةً وَلَٰكِن لِّيَبْلُوَكُمْ فِي مَا آتَاكُمْ ۖ فَاسْتَبِقُوا الْخَيْرَاتِ ۚ إِلَى اللَّهِ مَرْجِعُكُمْ جَمِيعًا فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ فِيهِ تَخْتَلِفُونَ ﴿٤٨﴾

ము'హమ్మద్ ('స'అస) చిట్ట చివరి ప్రవక్త. అతనిపై అవతరింపజేయబడిన ఈ దివ్యఖుర్ఆన్ చిట్ట చివరి దివ్యగ్రంథం.

35 . ఎంతవరకైతే ఖుర్ఆన్ అవతరింపజేయబడలేదో, అంతవరకు బైబిల్ శాసనం అమలులో ఉండెను. కాని దైవప్రవక్త('స'అస)కు దివ్యఖుర్ఆన్ ప్రసాదింపబడిన తరువాత ఇది ఇంతకు ముందు అవతరింపజేయబడిన దివ్య గ్రంథాలను రద్దుచేస్తుంది. ఇది అల్లాహ్ (సు.తా.) శాసనం. మరొక విశేషం ఏమిటంటే అవి వాటి అసలు రూపంలో లేవు. వాటిని అనుసరించే వారు వాటిలో తమ ఇష్టానుసారంగా ఎన్నోసార్లు, ఎన్నోమార్పులు చేశారు. వాటిలో చివరి మార్పుగలది 1977 క్రీస్తు శకపు (Revised) Authorized KJV. అంతేగాక ఇప్పుడు ప్రపంచంలో ఎన్నో రకాలైన బైబిల్స్ చెలామణిలో ఉన్నాయి. చూడండి, 3:3 వ్యాఖ్యానం 3. కాని ఖుర్ఆన్ మాత్రమే, 1400 సంవత్సరాలలో ఏ విధమైన మార్పులు లేకుండా, దాని అసలు రూపంలో సురక్షితంగా ఉన్న ఏకైక దివ్య గ్రంథం.

36. ముహైమినన్ 'అలైహి: అంటే అది వాటిలో ఉన్న సత్యాన్ని ధృవపరుస్తుంది, వాటిలో చేర్చబడిన అసత్యాన్ని అసత్యమని నిరూపిస్తుంది మరియు స్పష్టపరుస్తుంది.

37. అంటే ముస్లిమేతరులు కూడా తీర్పుకొరకు వస్తే వారిమధ్య దివ్యఖుర్ఆన్ (అల్లాహుతా'ఆలా) ఆదేశానుసారంగా మాత్రమే తీర్పు చేయాలి; కానీ వారి ధర్మాన్ని అనుసరిస్తూ గానీ, లేక వారి కోరికలను అనుసరిస్తూ గానీ, తీర్పుచేయరాదు.

మీలో ప్రతి ఒక్క సంఘానికి ఒక ధర్మశాసనాన్ని మరియు ఒక జీవనమార్గాన్ని నియమించి ఉన్నాము. ఒకవేళ అల్లాహ్ తలుచు కుంటే, మిమ్మల్ని అంతా ఒకే ఒక సంఘంగా రూపొందించి ఉండేవాడు. కాని మీకు ఇచ్చిన దానితో (ధర్మంతో) మిమ్మల్ని పరీక్షించటానికి (ఇలా చేశాడు). కావున మీరు మంచి పనులు చేయటంలో ఒకరితోనొకరు పోటీపడండి. అల్లాహ్‌వద్దకే మీరందరూ మరలిపోవలసి వుంది అప్పుడు ఆయన మీకున్న భేదాభిప్రాయాలను గురించి మీకు తెలియజేస్తాడు.

وَأَنِ احْكُم بَيْنَهُم بِمَا أَنزَلَ اللَّهُ وَلَا تَتَّبِعْ
أَهْوَاءَهُمْ وَاحْذَرْهُمْ أَن يَفْتِنُوكَ عَن بَعْضِ مَا
أَنزَلَ اللَّهُ إِلَيْكَ ۖ فَإِن تَوَلَّوْا فَاعْلَمْ أَنَّمَا يُرِيدُ اللَّهُ
أَن يُصِيبَهُم بِبَعْضِ ذُنُوبِهِمْ ۗ وَإِنَّ كَثِيرًا مِّنَ
النَّاسِ لَفَاسِقُونَ ﴿٤٩﴾

49. మరియు (ఓ ప్రవక్తా!) నీవు అల్లాహ్ అవతరింపజేసినశాసనం ప్రకారం వారి మధ్య తీర్పుచెయ్యి మరియు వారి వ్యర్థ కోరికలను అనుసరించకు. అల్లాహ్ నీపై అవతరింప జేసిన కొన్ని శాసనాల నుండి వారు నిన్ను తప్పించకుండా జాగ్రత్తగా ఉండు. ఒకవేళ వారు వెనుదిరిగిపోతే, అల్లాహ్ వారిని, వారి కొన్ని పాపాలకు శిక్షించదలచాడని తెలుసుకో. మరియు నిశ్చయంగా, ప్రజలలో అనేకులు అవిధేయతకు పాల్పడే వారున్నారు.

أَفَحُكْمَ الْجَاهِلِيَّةِ يَبْغُونَ ۚ وَمَنْ أَحْسَنُ مِنَ اللَّهِ
حُكْمًا لِّقَوْمٍ يُوقِنُونَ ﴿٥٠﴾

50. ఏమీ? వారు అజ్ఞానకాలపు తీర్పును కోరుతున్నారా? కాని ఆయన (అల్లాహ్) పై నమ్మకం గలవారికి అల్లాహ్ కంటే మంచి తీర్పు చేయగలవాడెవడు?[38] (3/4)

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّخِذُوا الْيَهُودَ
وَالنَّصَارَىٰ أَوْلِيَاءَ ۘ بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ ۚ وَمَن
يَتَوَلَّهُم مِّنكُمْ فَإِنَّهُ مِنْهُمْ ۗ إِنَّ اللَّهَ لَا يَهْدِي
الْقَوْمَ الظَّالِمِينَ ﴿٥١﴾

51. * ఓ విశ్వాసులారా! యూదులను మరియు క్రైస్తవులను మిత్రులుగా చేసుకోకండి. వారు ఒకరికొకరు స్నేహితులు.[39] మీలో ఎవడు వారితో స్నేహంచేస్తాడో వాస్తవానికి అతడు

---

38. ఇస్లాం : అంటే అల్లాహ్ (సు.తా.)కు విధేయత, జాహిలియ్యహ్ అంటే అజ్ఞానం. ఈ రెండు పదాలు ఒకదాని కొకటి వ్యతిరేకంగా వాడబడతాయి. ఎందుకంటే సర్వ జ్ఞానాలకు మూలాధారి అల్లాహ్ (సు.తా.) కావున అల్లాహుతా'ఆలాను విశ్వసించని వారు అజ్ఞానులే! (ఫ'త్హ్ అల్-ఖదీర్). ఇంకా చూడండి. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-9, 'హదీస్' నం. 21.

39. చూడండి, 3:28, 118. 4:139, 5:57, 8:73 మరియు 60:7-9.

వారిలో చేరినవాడవుతాడు. నిశ్చయంగా, అల్లాహ్ దుర్మార్గులకు మార్గదర్శకత్వం చేయడు.

فَتَرَى الَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ يُسَارِعُونَ
فِيهِمْ يَقُولُونَ نَخْشَىٰ أَن تُصِيبَنَا دَائِرَةٌ ۚ
فَعَسَى اللَّهُ أَن يَأْتِيَ بِالْفَتْحِ أَوْ أَمْرٍ مِّنْ عِندِهِ
فَيُصْبِحُوا عَلَىٰ مَا أَسَرُّوا فِي أَنفُسِهِمْ نَادِمِينَ ﴿٥٢﴾

52. కావున ఎవరి హృదయాలలో రోగం (కాపట్యం) ఉందో వారు, వారి సాంగత్యం కొరకు పోటీపడుతున్నది నీవు చూస్తున్నావు. వారు: "మాపై ఏదైనా ఆపదరాగలదని మేము భయపడు తున్నాము." అని అంటారు. బహుశా అల్లాహ్ (విశ్వాసులకు) విజయాన్ని గానీ, లేదా తనదిక్కు నుండి ఏదైనా అవకాశాన్ని గానీ కలిగించవచ్చు! అప్పుడు వారు తమమనస్సులలో దాచిఉంచిన దానికి పశ్చాత్తాపపడతారు.

وَيَقُولُ الَّذِينَ آمَنُوا أَهَٰؤُلَاءِ الَّذِينَ أَقْسَمُوا بِاللَّهِ
جَهْدَ أَيْمَانِهِمْ ۙ إِنَّهُمْ لَمَعَكُمْ ۚ حَبِطَتْ أَعْمَالُهُمْ
فَأَصْبَحُوا خَاسِرِينَ ﴿٥٣﴾

53. మరియు విశ్వాసులు (పరస్పరం ఇలా అనుకుంటారు): "ఏమీ? వాస్తవానికి మేము మీతోనే ఉన్నామని, అల్లాహ్ పేరుతో కఠోర ప్రమాణాలు చేసి, నమ్మకం కలిగించే వారు వీరేనా?" వారి (కపటవిశ్వాసుల) కర్మలన్నీ వ్యర్థమై, వారు నష్టపడిన వారవుతారు!

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا مَن يَرْتَدَّ مِنكُمْ عَن دِينِهِ
فَسَوْفَ يَأْتِي اللَّهُ بِقَوْمٍ يُحِبُّهُمْ وَيُحِبُّونَهُ أَذِلَّةٍ
عَلَى الْمُؤْمِنِينَ أَعِزَّةٍ عَلَى الْكَافِرِينَ يُجَاهِدُونَ
فِي سَبِيلِ اللَّهِ وَلَا يَخَافُونَ لَوْمَةَ لَائِمٍ ۚ ذَٰلِكَ
فَضْلُ اللَّهِ يُؤْتِيهِ مَن يَشَاءُ ۚ وَاللَّهُ وَاسِعٌ عَلِيمٌ ﴿٥٤﴾

54. ఓ విశ్వాసులారా! మీలో ఎవడైనా తనధర్మం (ఇస్లాం) నుండి వైదొలగితే, అల్లాహ్ త్వరలోనే ఇతర ప్రజలను తేగలడు. ఆయన వారిని ప్రేమిస్తాడు[40] మరియు వారు ఆయన (అల్లాహ్)ను ప్రేమిస్తారు. వారు విశ్వాసులపట్ల మృదువుగా, సత్యతిరస్కారులపట్ల కఠినంగా ప్రవర్తించే వారునూ, అల్లాహ్ మార్గంలో ధర్మ పోరాటం చేసేవారునూ మరియు నిందించేవారి నిందలకు భయపడనివారునూ, అయిఉంటారు. ఇది అల్లాహ్ అనుగ్రహం, ఆయన దానిని తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ సర్వోపగతుడు (సర్వవ్యాప్తి), సర్వజ్ఞుడు.

---

40. అల్లాహ్ (సు.తా.)కు ప్రియులైనవారి నాలుగులక్షణాలు ఇక్కడ పేర్కొనబడ్డాయి. (**1**) వారు అల్లాహ్‌కు ప్రియులై, అల్లాహ్ (సు.తా.) ను ప్రేమించే వారూ, (**2**) విశ్వాసులపట్ల మృదువుగానూ మరియు అవిశ్వాసులపట్ల కఠినంగానూ ఉండే వారూ, (**3**) అల్లాహ్ (సు.తా.) మార్గంలో ధర్మ పోరాటం (జిహాద్) చేసేవారూ మరియు (**4**) నిందించేవారి నిందలకు భయపడనివారునూ, అయి ఉంటారు.

إِنَّمَا وَلِيُّكُمُ اللَّهُ وَرَسُولُهُ وَالَّذِينَ آمَنُوا الَّذِينَ يُقِيمُونَ الصَّلَاةَ وَيُؤْتُونَ الزَّكَاةَ وَهُمْ رَاكِعُونَ ﴿٥٥﴾

55. నిశ్చయంగా, మీ స్నేహితులు, అల్లాహ్! ఆయన ప్రవక్త మరియు విశ్వసించిన వారు: ఎవరైతే నమా'జ్ స్థాపిస్తారో, విధిదానం ('జకాత్)ఇస్తూఉంటారో మరియు వారు (అల్లాహ్ ముందు) వంగుతూ(రుకూ'ఉచేస్తూ) ఉంటారో;

وَمَن يَتَوَلَّ اللَّهَ وَرَسُولَهُ وَالَّذِينَ آمَنُوا فَإِنَّ حِزْبَ اللَّهِ هُمُ الْغَالِبُونَ ﴿٥٦﴾

56. మరియు ఎవరు అల్లాహ్, ఆయన ప్రవక్త మరియు విశ్వసించిన వారి వైపునకు మరలుతారో! నిశ్చయంగా, వారే అల్లాహ్ పక్షానికి చెందినవారు, వారే విజయం సాధించే వారు.[41]

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّخِذُوا الَّذِينَ اتَّخَذُوا دِينَكُمْ هُزُوًا وَلَعِبًا مِّنَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ مِن قَبْلِكُمْ وَالْكُفَّارَ أَوْلِيَاءَ ۚ وَاتَّقُوا اللَّهَ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿٥٧﴾

57. ఓ విశ్వాసులారా! మీ ధర్మాన్ని ఎగతాళిగా నవ్వులాటగా పరిగణించే వారు పూర్వగ్రంథ ప్రజలైనా, లేదా సత్య తిరస్కారులైనా, వారిని మీ స్నేహితులుగా చేసుకోకండి. మరియు మీరు విశ్వాసులే అయితే అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి.

وَإِذَا نَادَيْتُمْ إِلَى الصَّلَاةِ اتَّخَذُوهَا هُزُوًا وَلَعِبًا ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَعْقِلُونَ ﴿٥٨﴾

58. మరియు మీరు నమా'జ్ కొరకు పిలుపు (అజా'న్) ఇస్తే, వారు దానిని ఎగతాళిగా నవ్వులాటగా తీసుకుంటారు. అది ఎందు కంటే వాస్తవానికి వారు బుద్ధిహీనులైన జనులు![42]

قُلْ يَا أَهْلَ الْكِتَابِ هَلْ تَنقِمُونَ مِنَّا إِلَّا أَنْ آمَنَّا بِاللَّهِ وَمَا أُنزِلَ إِلَيْنَا وَمَا أُنزِلَ مِن قَبْلُ وَأَنَّ أَكْثَرَكُمْ فَاسِقُونَ ﴿٥٩﴾

59. వారితో ఇలా అను: "ఓ గ్రంథ ప్రజలారా![43] ఏమీ? మేము అల్లాహ్‌ను మరియు ఆయన మాపై అవతరింపజేసిన మరియు మాకు పూర్వం అవతరింపజేసిన (గ్రంథాలను) విశ్వసించామనే, మీరు మమ్మల్ని పీడిస్తున్నారా? మరియు నిశ్చయంగా, మీలో చాలామంది అవిధేయులు (దుష్టులు) ఉన్నారు!"

---

41. చూడండి, **58:22**, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-**1**, 'హదీస్' నం.**15, 25**.

42. చూడండి, **62:9** 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-**1**, 'హదీస్' నం. **577**.

43. గ్రంథప్రజలు అంటే యూదులు మరియు క్రైస్తవులు.

قُلۡ هَلۡ أُنَبِّئُكُم بِشَرّٖ مِّن ذَٰلِكَ مَثُوبَةً عِندَ ٱللَّهِۚ مَن لَّعَنَهُ ٱللَّهُ وَغَضِبَ عَلَيۡهِ وَجَعَلَ مِنۡهُمُ ٱلۡقِرَدَةَ وَٱلۡخَنَازِيرَ وَعَبَدَ ٱلطَّٰغُوتَۚ أُوْلَٰٓئِكَ شَرّٞ مَّكَانٗا وَأَضَلُّ عَن سَوَآءِ ٱلسَّبِيلِ ٦٠

60. ఇలా అను: "ఏమీ? అల్లాహ్ తరఫు నుండి ఎవరికి, దీనికంటే, హీనకరమైన ప్రతిఫలం దొరుకుతుందో మీకు తెలుపనా? వారే, ఎవరినైతే అల్లాహ్ శపించాడో (బహిష్కరించాడో) మరియు ఎవరైతే ఆయన ఆగ్రహానికి గురిఅయ్యారో! మరియు వారిలో కొందరు, ఎవరినైతే ఆయన కోతులుగా మరియు పందులుగా మార్చాడో![44] మరియు వారు ఎవరైతే కల్పితదైవాల (తాగూత్‌ల) దాస్యం చేస్తారో.[45] అలాంటి వారు (పునరుత్థాన దినమున) ఎంతో హీనస్థితిలో ఉంటారు మరియు వారు ఋజుమార్గం నుండి చాలా దూరం వెళ్ళిపోయిన వారే!"

وَإِذَا جَآءُوكُمۡ قَالُوٓاْ ءَامَنَّا وَقَد دَّخَلُواْ بِٱلۡكُفۡرِ وَهُمۡ قَدۡ خَرَجُواْ بِهِۦۚ وَٱللَّهُ أَعۡلَمُ بِمَا كَانُواْ يَكۡتُمُونَ ٦١

61. మరియు వారు (కపటవిశ్వాసులు) నీ వద్దకువచ్చినపుడు: "మేము విశ్వసించాము." అని అంటారు. కాని వాస్తవానికి వారు సత్య తిరస్కారంతోనే వస్తారు మరియు దానితోనే (సత్యతిరస్కారంతోనే) తిరిగి పోతారు కూడాను. మరియు వారు ఏమి దాస్తున్నారో అల్లాహ్‌కు బాగాతెలుసు.

وَتَرَىٰ كَثِيرٗا مِّنۡهُمۡ يُسَٰرِعُونَ فِي ٱلۡإِثۡمِ وَٱلۡعُدۡوَٰنِ وَأَكۡلِهِمُ ٱلسُّحۡتَۚ لَبِئۡسَ مَا كَانُواْ يَعۡمَلُونَ ٦٢

62. మరియు వారిలో అనేకులను పాపం మరియు దౌర్జన్యం చేయటానికి మరియు నిషిద్ధమైనవి తినటానికి చురుకుగా పాల్గొనటాన్ని నీవు చూస్తావు. వారు చేస్తున్న పనులు ఎంత నీచమైనవి!

لَوۡلَا يَنۡهَىٰهُمُ ٱلرَّبَّٰنِيُّونَ وَٱلۡأَحۡبَارُ عَن قَوۡلِهِمُ ٱلۡإِثۡمَ وَأَكۡلِهِمُ ٱلسُّحۡتَۚ لَبِئۡسَ مَا كَانُواْ يَصۡنَعُونَ ٦٣

63. వారి ధర్మవేత్తలు (రబ్బానియ్యూన్) మరియు మతాచారులు (అ'హ్బార్) వారిని, పాపపు మాటలు పలకటం నుండి మరియు నిషిద్ధమైన వాటిని తినటం నుండి ఎందుకు వారించరు? వారు చేసే కార్యాలు ఎంత నీచమైనవి!

---

44. చూడండి, **2:65, 7:166**.

45. చూడండి, **2:256**.

وَقَالَتِ الْيَهُودُ يَدُ اللَّهِ مَغْلُولَةٌ ۚ غُلَّتْ أَيْدِيهِمْ
وَلُعِنُوا بِمَا قَالُوا ۘ بَلْ يَدَاهُ مَبْسُوطَتَانِ يُنْفِقُ كَيْفَ
يَشَاءُ ۚ وَلَيَزِيدَنَّ كَثِيرًا مِنْهُمْ مَا أُنْزِلَ إِلَيْكَ مِنْ
رَبِّكَ طُغْيَانًا وَكُفْرًا ۚ وَأَلْقَيْنَا بَيْنَهُمُ الْعَدَاوَةَ
وَالْبَغْضَاءَ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ ۚ كُلَّمَا أَوْقَدُوا نَارًا
لِلْحَرْبِ أَطْفَأَهَا اللَّهُ ۚ وَيَسْعَوْنَ فِي الْأَرْضِ
فَسَادًا ۚ وَاللَّهُ لَا يُحِبُّ الْمُفْسِدِينَ ﴿٦٤﴾

64. మరియు యూదులు: "అల్లాహ్ చేతులకు సంకెళ్ళు పడిఉన్నాయి." అని అంటారు.[46] వారి చేతులకే సంకెళ్ళు వేయబడు గాక! మరియు వారు పలికిన దానికి వారు శపించబడు గాక! వాస్తవానికి ఆయన (అల్లాహ్) రెండు చేతులు విస్తరింపబడి ఉన్నాయి. ఆయన (తన అనుగ్రహాలను) తాను కోరినట్లు ఖర్చుచేస్తాడు. మరియు (ఓ ప్రవక్తా!) నీ ప్రభువు తరఫునుండి నీపై అవతరింపజేయ బడినది (ఈ గ్రంథం) నిశ్చయంగా, వారిలో చాలా మందికి తలబిరుసుతనం మరియు సత్య తిరస్కారాన్ని మాత్రమే పెంచుతున్నది. మరియు మేము వారిమధ్య విరోధాన్ని మరియు ద్వేషాన్ని, తీర్పుదినం వరకు ఉండేటట్లుచేశాము. వారు యుద్ధజ్వాలలను ప్రజ్వలింపజేసినపుడల్లా, అల్లాహ్ దానిని చల్లార్చాడు. మరియు వారు భూమిలో కల్లోలం రేకెత్తించటానికి పాటుపడు తున్నారు. మరియు అల్లాహ్ కల్లోలం రేకెత్తించే వారిని ప్రేమించడు.

وَلَوْ أَنَّ أَهْلَ الْكِتَابِ آمَنُوا وَاتَّقَوْا لَكَفَّرْنَا عَنْهُمْ
سَيِّئَاتِهِمْ وَلَأَدْخَلْنَاهُمْ جَنَّاتِ النَّعِيمِ ﴿٦٥﴾

65. మరియు వాస్తవానికి గ్రంథప్రజలు విశ్వసించి, దైవభీతి కలిగివుంటే! నిశ్చయంగా మేము వారిపాపాలను తొలగించి, వారిని శ్రేష్ఠమైన స్వర్గవనాలలో ప్రవేశింపజేసి ఉండే వారము.

وَلَوْ أَنَّهُمْ أَقَامُوا التَّوْرَاةَ وَالْإِنْجِيلَ وَمَا أُنْزِلَ
إِلَيْهِمْ مِنْ رَبِّهِمْ لَأَكَلُوا مِنْ فَوْقِهِمْ وَمِنْ تَحْتِ
أَرْجُلِهِمْ ۚ مِنْهُمْ أُمَّةٌ مُقْتَصِدَةٌ ۖ وَكَثِيرٌ مِنْهُمْ
سَاءَ مَا يَعْمَلُونَ ﴿٦٦﴾

66. మరియు వాస్తవానికి వారు తౌరాత్‌ను, ఇంజీల్‌ను మరియు వారి ప్రభువు తరఫునుండి వారిపై (ఇప్పుడు) అవతరింపజేయబడిన దానిని (ఈ ఖుర్ఆన్‌ను) ఆచరించి ఉండినట్లైతే, వారి కొరకు వారిపై (ఆకాశం)నుండి మరియు కాళ్ళ క్రిందినుండి (భూమినుండి) జీవనోపాధి పొందేవారు.[47] వారిలో కొందరు సరైనమార్గాన్ని

---

46. చూడండి, **3:181** మరియు **14:34**.
47. చూడండి, **7:96**.

అవలంబించేవారున్నారు.[48] కాని వారిలో అనేకులు చేసేవి చెడు (పాప) కార్యాలే! (7/8)

67. * ఓ ప్రవక్తా! నీవు నీ ప్రభువు తరఫునుండి నీపై అవతరింపజేయబడిన దానిని తెలియ జేయి.[49] మరియు నీవట్లు చేయకపోతే, ఆయన సందేశాన్ని పూర్తిగా తెలియజేయని వాడవవు తావు. మరియు అల్లాహ్ మానవుల నుండి నిన్ను కాపాడుతాడు. నిశ్చయంగా, అల్లాహ్ సత్య తిరస్కారులైన ప్రజలకు మార్గదర్శకత్వం చేయడు.

يَٰٓأَيُّهَا ٱلرَّسُولُ بَلِّغۡ مَآ أُنزِلَ إِلَيۡكَ مِن رَّبِّكَۖ وَإِن لَّمۡ تَفۡعَلۡ فَمَا بَلَّغۡتَ رِسَالَتَهُۥۚ وَٱللَّهُ يَعۡصِمُكَ مِنَ ٱلنَّاسِۗ إِنَّ ٱللَّهَ لَا يَهۡدِي ٱلۡقَوۡمَ ٱلۡكَٰفِرِينَ ﴿٦٧﴾

68. ఇలా అను: "ఓ గ్రంథప్రజలారా! మీరు తౌరాత్‌ను, ఇంజీల్‌ను మరియు మీ ప్రభువు తరఫునుండి మీపై అవతరింప జేయబడిన దానిని (ఈ ఖుర్ఆన్‌ను) ఆచరించనంతవరకు మీరు అసలు దేని (ఏ సత్యమార్గం) మీద కూడా ఉండనట్లే!" మరియు నీ ప్రభువు తరఫునుండి నీపై అవతరింపజేయబడిన (ఈ గ్రంథం) వాస్తవానికి వారిలోని అనేకుల తలబిరుసు తనాన్ని మరియు సత్యతిరస్కారాన్నిమాత్రమే పెంచుతుంది.[50] కావున నీవు సత్యతిరస్కార ప్రజలనుగురించి విచారించకు.

قُلۡ يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ لَسۡتُمۡ عَلَىٰ شَيۡءٍ حَتَّىٰ تُقِيمُواْ ٱلتَّوۡرَىٰةَ وَٱلۡإِنجِيلَ وَمَآ أُنزِلَ إِلَيۡكُم مِّن رَّبِّكُمۡۗ وَلَيَزِيدَنَّ كَثِيرٗا مِّنۡهُم مَّآ أُنزِلَ إِلَيۡكَ مِن رَّبِّكَ طُغۡيَٰنٗا وَكُفۡرٗاۖ فَلَا تَأۡسَ عَلَى ٱلۡقَوۡمِ ٱلۡكَٰفِرِينَ ﴿٦٨﴾

69. నిశ్చయంగా, ఈ (గ్రంథాన్ని) విశ్వ సించినవారు (ముస్లింలు), యూదులు మరియు 'సాబియూ'లు మరియు క్రైస్తవులు, ఎవరైనా సరే అల్లాహ్‌ను మరియు అంతిమ దినాన్ని విశ్వ

إِنَّ ٱلَّذِينَ ءَامَنُواْ وَٱلَّذِينَ هَادُواْ وَٱلصَّٰبِـُٔونَ وَٱلنَّصَٰرَىٰ مَنۡ ءَامَنَ بِٱللَّهِ وَٱلۡيَوۡمِ ٱلۡأٓخِرِ وَعَمِلَ صَٰلِحٗا فَلَا خَوۡفٌ عَلَيۡهِمۡ وَلَا هُمۡ يَحۡزَنُونَ ﴿٦٩﴾

---

48. 'అబ్దుల్లాహ్ బిన్-సల్లాం మరికొందరు **8-9** మంది మదీనాలోని యూదులు మాత్రమే విశ్వసించారు.

49. 'ఆయి'షహ్ (ర. 'అన్హా) కథనం: "ఏ వ్యక్తి అయినా ము'హమ్మద్ ('స'అస) వ'హీ నుండి ఏమైనా దాచారు." అని సందేహపడితే ఆ వ్యక్తి నిశ్చయంగా, అసత్యం పలికాడు. ('స'హీ'హ్ బు'ఖారీ, 'హ. నం. **4855**).

50. చూడండి, **41:44** మరియు **17:82**.

సించి, సత్కార్యాలు చేస్తే వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా.[51]

70. వాస్తవానికి మేము ఇస్రాయీ'ల్ సంతతివారినుండి ఒక గట్టి ప్రమాణాన్ని తీసుకున్నాము మరియు వారి వద్దకు ప్రవక్తలను పంపాము. కాని ఏ ప్రవక్త అయినా వారి మనోవాంఛలకు వ్యతిరేకమైన దానిని తెచ్చినపుడల్లా, వారు కొందరిని అసత్య వాదులని తిరస్కరించారు, మరి కొందరిని హత్యచేశారు.

لَقَدْ أَخَذْنَا مِيثَاقَ بَنِيٓ إِسْرَٰٓءِيلَ وَأَرْسَلْنَآ إِلَيْهِمْ رُسُلًا ۖ كُلَّمَا جَآءَهُمْ رَسُولٌۢ بِمَا لَا تَهْوَىٰٓ أَنفُسُهُمْ فَرِيقًا كَذَّبُوا۟ وَفَرِيقًا يَقْتُلُونَ ﴿٧٠﴾

71. మరియు తమకెలాంటి శిక్ష (ఫిత్నా) పడదని తలచి, వారు గ్రుడ్డివారుగా, చెవిటి వారుగా అయిపోయారు. ఆపిదప అల్లాహ్ వారి పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు. ఆ తరువాత కూడ వారిలో అనేకులు తిరిగి గ్రుడ్డివారుగా, చెవిటివారుగా అయిపోయారు. మరియు వారు చేసేదంతా అల్లాహ్ చూస్తున్నాడు.

وَحَسِبُوٓا۟ أَلَّا تَكُونَ فِتْنَةٌ فَعَمُوا۟ وَصَمُّوا۟ ثُمَّ تَابَ ٱللَّهُ عَلَيْهِمْ ثُمَّ عَمُوا۟ وَصَمُّوا۟ كَثِيرٌ مِّنْهُمْ ۚ وَٱللَّهُ بَصِيرٌۢ بِمَا يَعْمَلُونَ ﴿٧١﴾

72. "నిశ్చయంగా, మర్యమ్ కుమారుడు మసీ'హ్(క్రీస్తు)యే అల్లాహ్!" అని పలికే వారు వాస్తవంగా సత్యతిరస్కారులు! మరియు మసీ'హ్ (క్రీస్తు) ఇలా అన్నాడు: "ఓ ఇస్రాయీ'ల్ సంతతి వారలారా! నా ప్రభువు మరియు మీ ప్రభువైన అల్లాహ్‌నే ఆరాధించండి."[52] వాస్తవానికి, ఇతరులను అల్లాహ్‌కు భాగ స్వాములుగా చేసే వారికి, నిశ్చయంగా, అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడు. మరియు వారి ఆశ్రయం నరకాగ్నియే! మరియు దుర్మార్గులకు సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు.

لَقَدْ كَفَرَ ٱلَّذِينَ قَالُوٓا۟ إِنَّ ٱللَّهَ هُوَ ٱلْمَسِيحُ ٱبْنُ مَرْيَمَ ۖ وَقَالَ ٱلْمَسِيحُ يَٰبَنِيٓ إِسْرَٰٓءِيلَ ٱعْبُدُوا۟ ٱللَّهَ رَبِّى وَرَبَّكُمْ ۖ إِنَّهُۥ مَن يُشْرِكْ بِٱللَّهِ فَقَدْ حَرَّمَ ٱللَّهُ عَلَيْهِ ٱلْجَنَّةَ وَمَأْوَىٰهُ ٱلنَّارُ ۖ وَمَا لِلظَّٰلِمِينَ مِنْ أَنصَارٍ ﴿٧٢﴾

---

51. చూడండి, **2:62** మరియు **3:85**.

52 . ఇట్టి ఆజ్ఞలకు చూడండి, మత్తయి-(Mathew), **4:10;** లూకా-(Luke), **4:8**. ఇంకా ఖుర్ఆన్‌లో చూడండి, **19:30, 36** మరియు **3:51**.

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوٓا۟ إِنَّ ٱللَّهَ ثَالِثُ ثَلَٰثَةٍ ۘ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّآ إِلَٰهٌ وَٰحِدٌ ۚ وَإِن لَّمْ يَنتَهُوا۟ عَمَّا يَقُولُونَ لَيَمَسَّنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ مِنْهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٧٣﴾

73. "నిశ్చయంగా, అల్లాహ్ ముగ్గురిలో మూడవవాడు!" అని అనేవారు వాస్తవానికి సత్యతిరస్కారులే.[53] మరియు ఒకేఒక్క ఆరాధ్య దేవుడు (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. మరియు వారు తమఈ మాటలను మానుకోక పోతే, వారిలో సత్య తిరస్కారులైన వారికి బాధాకరమైన శిక్ష పడుతుంది.

أَفَلَا يَتُوبُونَ إِلَى ٱللَّهِ وَيَسْتَغْفِرُونَهُۥ ۚ وَٱللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٧٤﴾

74. వారెందుకు అల్లాహ్ వైపునకు పశ్చాత్తాపంతో మరలి ఆయనను క్షమాభిక్ష కొరకు వేడుకోరు? మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

مَّا ٱلْمَسِيحُ ٱبْنُ مَرْيَمَ إِلَّا رَسُولٌ قَدْ خَلَتْ مِن قَبْلِهِ ٱلرُّسُلُ وَأُمُّهُۥ صِدِّيقَةٌ ۖ كَانَا يَأْكُلَانِ ٱلطَّعَامَ ۗ ٱنظُرْ كَيْفَ نُبَيِّنُ لَهُمُ ٱلْءَايَٰتِ ثُمَّ ٱنظُرْ أَنَّىٰ يُؤْفَكُونَ ﴿٧٥﴾

75. మర్యమ్ కుమారుడు మసీ'హ్ (క్రీస్తు) కేవలం ఒక ప్రవక్త మాత్రమే. అతనికి పూర్వం కూడా అనేక ప్రవక్తలు గతించారు. మరియు అతని తల్లి సత్యవతి ('సిద్దీఖహ్). వారిద్దరూ ఆహారం తినేవారు.[54] చూడండి! మేము వారికి ఈ సూచనలను ఏ విధంగా స్పష్టపరిచామో! అయినా చూడండి![55] ఏవిధంగా వారు మోసగింపబడు తున్నారో (సత్యం నుండి మరలింపబడుతున్నారో)!

قُلْ أَتَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ مَا لَا يَمْلِكُ لَكُمْ ضَرًّا وَلَا نَفْعًا ۚ وَٱللَّهُ هُوَ ٱلسَّمِيعُ ٱلْعَلِيمُ ﴿٧٦﴾

76. ఇలా అను: "ఏమీ? మీరు అల్లాహ్‌ను వదిలి, మీకు నష్టం గానీ, లాభం గానీ చేసే అధికారంలేని దానిని ఆరాధిస్తారా? మరియు కేవలం అల్లాహ్ మాత్రమే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు."

---

53. ఇది క్రైస్తవులలో ఒక తెగ వారి ప్రస్తావన. వారు అల్లాహ్ (సు.తా.), జిబ్రీల్ మరియు 'ఈసా('అలైహిమ్ స.) ముగ్గురు, దైవాలున్నారు అంటారు. చూ. **5:116** మరియు **5:75.**

54. మర్యమ్ తాను అల్లాహ్ తల్లినని ఎన్నడూ అనలేదు. 'ఈసా ('అ.స.) కేవలం ఒక ప్రవక్తమాత్రమే. అల్లాహుతా'ఆలా కుమారుడు గానీ, అల్లాహ్ గానీ కారు. చూడండి, **5:73.**

55. మేము పంపిన ప్రవక్తలందరూ పురుషులే. **12:109.**

77. (ఇంకా) ఇలా అను: "ఓ గ్రంథ ప్రజలారా! మీ ధర్మం విషయంలో మీరు అధర్మంగా హద్దులు మీరి ప్రవర్తించకండి.[56] మరియు ఇంతకు పూర్వం మార్గభ్రష్టులైన వారి కోరికలను అనుసరించకండి. వారు అనేక ఇతరులను కూడా మార్గభ్రష్టులుగా చేశారు మరియు వారు కూడ ఋజుమార్గం నుండి తప్పిపోయారు."

قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لَا تَغْلُوا۟ فِى دِينِكُمْ غَيْرَ ٱلْحَقِّ
وَلَا تَتَّبِعُوٓا۟ أَهْوَآءَ قَوْمٍ قَدْ ضَلُّوا۟ مِن قَبْلُ
وَأَضَلُّوا۟ كَثِيرًا وَضَلُّوا۟ عَن سَوَآءِ ٱلسَّبِيلِ ﴿٧٧﴾

78. ఇస్రాయీ'ల్ సంతతివారిలో అవిశ్వాస మార్గం అవలంబించిన వారు, దావూద్ మరియు మర్యమ్ కుమారుడు 'ఈసా (ఏసు) నాలుకతో (నోటితో) శపించబడ్డారు.[57] ఇది వారు అవిధేయులై, హద్దులు మీరి ప్రవర్తించిన దాని ఫలితం.

لُعِنَ ٱلَّذِينَ كَفَرُوا۟ مِنۢ بَنِىٓ إِسْرَٰٓءِيلَ عَلَىٰ
لِسَانِ دَاوُۥدَ وَعِيسَى ٱبْنِ مَرْيَمَ ۚ ذَٰلِكَ بِمَا عَصَوا۟
وَّكَانُوا۟ يَعْتَدُونَ ﴿٧٨﴾

79. వారు, తాము చేసే, అసభ్యకరమైన కార్యాలనుండి ఒకరినొకరు నిరోధించుకోలేదు. వారు చేసే పనుల్నీ ఎంతో నీచమైనవి.

كَانُوا۟ لَا يَتَنَاهَوْنَ عَن مُّنكَرٍ فَعَلُوهُ ۚ لَبِئْسَ
مَا كَانُوا۟ يَفْعَلُونَ ﴿٧٩﴾

80. వారిలోఅనేకులు సత్యతిరస్కారులతో మైత్రి చేసుకోవటాన్ని, నీవు చూస్తున్నావు. వారు తమకొరకు ముందుగా చేసిపంపుకున్న నీచకర్మల వలన అల్లాహ్‌కు వారిపై కోపం కలిగింది మరియు వారు నరకబాధలో శాశ్వతంగా ఉంటారు.

تَرَىٰ كَثِيرًا مِّنْهُمْ يَتَوَلَّوْنَ ٱلَّذِينَ كَفَرُوا۟ ۚ لَبِئْسَ
مَا قَدَّمَتْ لَهُمْ أَنفُسُهُمْ أَن سَخِطَ ٱللَّهُ عَلَيْهِمْ
وَفِى ٱلْعَذَابِ هُمْ خَٰلِدُونَ ﴿٨٠﴾

81. ఒకవేళ వారు అల్లాహ్‌నూ, ప్రవక్తనూ మరియు అతనిపై అవతరింపజేయబడిన దానిని (నిజంగానే) విశ్వసించి ఉంటే! వారిని (సత్యతిరస్కారులను) తమ మిత్రులుగా చేసుకొని ఉండేవారు కాదు, కాని వారిలో అనేకులు అవిధేయులున్నారు.

وَلَوْ كَانُوا۟ يُؤْمِنُونَ بِٱللَّهِ وَٱلنَّبِىِّ وَمَآ أُنزِلَ
إِلَيْهِ مَا ٱتَّخَذُوهُمْ أَوْلِيَآءَ وَلَٰكِنَّ
كَثِيرًا مِّنْهُمْ فَٰسِقُونَ ﴿٨١﴾

---

56. చూడండి, **4:171**, ఈ ఆయత్ క్రైస్తవులను సంబోధిస్తున్నది.

57. వారు శపించబడిన వాక్యాలకు చూడండి, కీర్తనలు-(Psalms), **78:21-22, 31-33**. మత్తయి-(Mathew), **12:34, 23:33-35**.

لَتَجِدَنَّ اَشَدَّ النَّاسِ عَدَاوَةً لِّلَّذِيْنَ اٰمَنُوا
الْيَهُوْدَ وَالَّذِيْنَ اَشْرَكُوْا ۚ وَلَتَجِدَنَّ اَقْرَبَهُمْ
مَّوَدَّةً لِّلَّذِيْنَ اٰمَنُوا الَّذِيْنَ قَالُوْٓا اِنَّا
نَصٰرٰى ؕ ذٰلِكَ بِاَنَّ مِنْهُمْ قِسِّيْسِيْنَ
وَرُهْبَانًا وَّاَنَّهُمْ لَا يَسْتَكْبِرُوْنَ ﴿٨٢﴾

82. (*) నిశ్చయంగా విశ్వాసులపట్ల (ముస్లింలపట్ల) విరోధవిషయంలో నీవు యూదులను మరియు బహుదైవారాధకులను (ముష్రికీన్‌లను), అందరికంటే కఠినులుగా కనుగొంటావు. మరియు విశ్వాసుల పట్ల మైత్రి విషయంలో: "నిశ్చయంగా, మేము క్రైస్తవులము." అని అన్న వారిని అత్యంత సన్నిహితులుగా పొందుతావు. ఇది ఎందుకంటే వారిలో మతగురువులు / విద్వాంసులు (ఖిస్సీసీన్) మరియు మునులు (రుహ్‌బాన్) ఉన్నారు మరియు నిశ్చయంగా, వారు గర్వించరు.